## పెట్టుబడి లేకుండానే వ్యాపారం..
## 'డబ్ల్యూకామర్స్' వెల్లడి

సరుకులు నిల్వ చేయాల్సిన అవసరం లేదు..అంతేకాదు పైసా పెట్టుబడి లేకుండానే వ్యాపారం చేయవచ్చునని డిజిటల్ కామర్స్ సేవల సంస్థ డబ్ల్యూకామర్స్ వెల్లడించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని చిరు వ్యాపారులు, వ్యక్తులు ఎవరైనా వ్యాపారం ప్రారంభించుకోవచ్చును. విక్రేతల పేరుతో కంపెనీ ఒక ఆన్‌లైన్ స్టోర్‌ను క్రియేట్ చేస్తున్నది. సోషల్ మీడియాలో ఈ ఆన్‌లైన్ స్టోర్‌కు సంబంధించి లింక్/క్యూఆర్‌కోడ్‌ను పోస్ట్ చేయడం లేదా బంధువులు, స్నేహితులకు షేర్ చేసిన చాలు. కంపెనీ ఆఫర్ చేసే ఉత్పత్తులను ఎవరు కొనుగోలు చేసినా..విక్రేతకు 20-40 శాతం వరకు లాభం రానున్నది.



ప్రభాత **సూర్య** PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 19 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



**విలేకరులు కావలెను**

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

**96667 32777**

ప్రభాత సూర్య www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ప్రజాస్వామ్యం ఖూనీ

- ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- అడ్డుకుని తీరుతామని స్పష్టీకరణ
- ఎస్ఐఆర్ ప్రక్రియ అమలవుతున్న సమయంలో ఈసీ వైఖరి తీవ్ర నిరుత్సాహం కలిగించింది
- లక్షిత ఓట్లను తొలగించే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియ సాగింది



## అది ఆత్మాహుతి దాడే!

- పేలుడు పదార్థాలు తరలిస్తుంటే పొరపాటున పేలిందన్న ఊహాగానాలు పటాపంచలు
- ఉద్దేశపూర్వకంగా ఉమర్ ఆత్మాహుతి బాంబర్‌గా మారినట్లు ఆధారాలు లభ్యం
- సెల్ఫీవీడియోలో విస్మయకర విషయాలు
- ఇస్లాంలో ఆత్మహత్యను పాపమని పేర్కొన్నా తనది మాత్రం బలిదాన ఆపరేషన్ అంటూ సమర్థన
- 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి ఢిల్లీ పేలుడు కుట్రదారు జసీర్

**హెచ్-1బీపై భారతీయ కంపెనీల అనాసక్తి**

# అభివృద్ధికి సహకరించండి



**రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే మరింత దేశాభివృద్ధి**

**తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే నా లక్ష్యం**



- పనులకు అనుమతులు వేగంగా మంజూరు చేయండి
- దక్షిణ-పశ్చిమ ప్రాంతాల ప్రాంతీయ సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- రాబోయే ఏడాదిలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ నగరంలో తీసుకురావాలని ప్రణాళికలు
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి
- దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి

హైదరాబాద్

అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. వివిధ అభివృద్ధి పనులకు అనుమతులు వేగంగా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్డు, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనకు సహకరించాలన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో దక్షిణ-పశ్చిమ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాబోయే ఏడాదిలో 3వేల - మిగతా2లో

### పదేళ్లక్రితం నిర్వహించిన
## గ్రూప్-2 పరీక్ష రద్దు




- డబుల్ బబ్లింగ్, వైట్‌నర్, ఎరైజర్ వినియోగించిన పత్రాల మూల్యాంకనం చెల్లదని స్పష్టం
- 2019లో వెల్లడించిన ఫలితాలు చట్ట విరుద్ధం
- ఈ ప్రక్రియంతా 8 వారాల్లో పూర్తి చేయాలి

### ఆ నలుగురి మౌఖిక వాదనలు
## విననున్న స్పీకర్

- నేడు, రేపు స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేల విచారణ
- తెల్లం, సంజయ్, పోచారం, గాంధీకి నోటీసులు జారీ
- ఎనిమిది మంది ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయమే తరువాయి
- రాజీనామా బాటలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్?



హైదరాబాద్

పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై మౌఖిక వాదనలు వినేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్ ప్రకటించారు. బుధవారం ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఎం.ఐసంజయ్‌తోపాటు వారిపై పిటిషన్లు దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి మౌఖిక వాదనలను స్పీకర్ వింటారు. 20న ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీతోపాటు వారిపై పిటిషన్లు దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ తరపున న్యాయవాదులు మౌఖిక వాదనలు వినిపిస్తారు. తెల్లం వెంకట్రావు, సంజయ్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై రెండు విడతల్లో ఈ నెల 6, 7, 14, 15 తేదీల్లో స్పీకర్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న నలుగురు - మిగతా2లో

## నెలాఖరులోగా షెడ్యూల్!




- నెల 25వ తేదీ కల్లా ఎన్నికల ప్రక్రియ ముగించే యోచన
- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం
- డెడికేటెడ్ కమిషన్ నివేదిక, రిజర్వేషన్ల ఖరారు తర్వాత ఎన్నికల నోటిఫికేషన్
- కేంద్రం నుంచి రూ. 4 వేల కోట్ల నిధులు తెచ్చుకోవడంపై దృష్టి

హైదరాబాద్

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరపాలన్న దానిపై ఈ నెల 25న జరగనున్న కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో డిసెంబర్‌లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడంతో..ఆ మేరకు వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 30వ తేదీలోగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) ద్వారా షెడ్యూల్ విడుదలైన - మిగతా2లో



### పర్యావరణ అనుమతులపై
## సుప్రీం తీర్పు రీకాల్

- 2:1 తేడాతో సీజేఐ సారథ్యంలోని ధర్మాసనం తీర్పు
- తాజాగా విచారణ చేపట్టనున్న మరో ధర్మాసనం
- విభేదించిన జస్టిస్ ఉజ్జల్ భుయాన్

## హిడ్మా ఎన్‌కౌంటర్..

**నేలకొరిగిన మావోయిస్టు పార్టీ అగ్రనేత**

- ఎదురుకాల్పుల్లో ఆయన భార్య, మరో నలుగురు మృతి
- పట్టుకొని కాల్చి చంపారని హక్కుల నేతల ఆరోపణలు
- హిడ్మాపై రూ.కోటి.. ఆయన భార్యపై 50 లక్షల రివార్డు
- ఏపీలోని అల్లూరి జిల్లాలో గ్రేహౌండ్స్‌కు చిక్కిన హిడ్మా
- కోవర్టు ఆపరేషన్‌గా భావిస్తున్న పౌర హక్కుల సంఘాలు
- దొరికిన వారిని పట్టుకొని కాల్చి చంపారని ఆరోపణలు

5



# ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమానిస్తుంది

**– అడిషనల్ ఎస్పీ రమేష్**




**నల్గొండ నవంబర్18 ప్రభాత సూర్య** హెూం గార్డ్ సిబ్బంది ఆరోగ్య,ప్రమాద బీమా దృష్ట్యా ఏదైన అనారోగ్య సమస్య ఏర్పడితే విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో ప్రమాదం జరిగేతే వారి కుటుంబానికి ఆర్థిక బీమా,ఆరోగ్య బీమాకు సంబందించి జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీయస్ సూచలన మేరకు హెచ్.డి.ఎఫ్.డి, యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యయంలో అడిషనల్ యస్పి సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యల పైన అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంకులలో ఖాతా కలిగిన సిబ్బంది ప్రతి సంవత్సరానికి 11650 రూపాయలు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలోని నలుగురు భార్య ఇద్దరు పిల్లలకు 33 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు.అలాగే హెచ్డిఎఫ్సి,యాక్సస్ బ్యాంకులలో శాలరీ అకౌంట్ కలిగి ఉండి ప్రతి నెల డెబిట్ కార్డు వినియోగిస్తే అనుకోని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకి 30 లక్షల వరకు ఆర్థిక భీమా వర్తిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ యస్పి గారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పైన దృష్టి సరించాలని ఏదైనా అనుకోని ఆరోగ్య సమస్యవస్తే ఇలాంటి బీమాలు ఎంతో దోహదపడుతాయన్ని కుటుంబ సభ్యులకు ధీమా కలిగి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి రమేష్,ఏ.ఆర్ డియస్పి శ్రీనివాసులు,హెూం గార్డ్ ఆర్.ఐ శ్రీను, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇన్సూరెన్స్ అధికారులు, హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యడ్లపాడులో పోలీసుల దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలి

**పోలీసుల విచక్షణ రహిత దాడిలో**
**50 మంది వడ్డెరలకు గాయాలు**
**జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్**
**నేతృత్వంలో స్టేషన్ ముట్టడి**






**కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (ప్రభాత సూర్య) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలో ఆదివారం చోటుచేసుకున్న ఉద్రిక్తత తీవ్ర ఆందోళనకు దారితీసింది. స్థానికంగా రెండు సామాజిక వర్గాల మధ్య నెలకొన్న గొడవ నేపథ్యంలో యడ్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వడ్డెర ప్రజలు సుమారు 50 మందిపై పోలీసులు ఎలాంటి హెచ్చరిక లేకుండా విచక్షణ రహితంగా దాడికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. లాఠీచార్జ్ రూపంలో జరిగిన ఈ దాడిలో పలువురు తీవ్రంగా గాయపడటమే కాకుండా, లాఠీలు విరిగేలా కొట్టడంతో స్పృహ తప్పి కొంతమంది నేలపై పడిపోయినా కూడా ఆపకుండా దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సమాచారం హైదరాబాదులో ఉన్న జాతీయ అధ్యక్షులు వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ వరకు చేరగానే ఆయన అత్యవసరంగా స్పందించారు. వెంటనే సుమారు 100 మంది వడ్డెర నాయకులతో కలిసి అర్ధరాత్రి వేళ హుటాహుటిన యడ్లపాడు బయలుదేరి ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ ఎదుట భారీ సంఖ్యలో జాతీయ, రాష్ట్ర నాయకులు గుమికూడడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్, వల్లేపు శివకుమార్ లు మాట్లాడుతూ "పోలీసులు ప్రజల రక్షకులు కానీ, వడ్డెరలపై ఇలా దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. బాధ్యులైన కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు. పీట్ల శ్రీధర్ తో పాటు వచ్చిన జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్, పీట్ల మల్లేష్, జాతీయ నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు, స్థానిక వడ్డెర ప్రతినిధులు కలిసి యడ్లపాడు ఎస్సై రామకృష్ణకు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. మొత్తం సంఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు చేసి, గాయపడిన వడ్డెరలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా సంఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు లాఠీలు ఝళిపించిన తీరు, అనవసరంగా దాడికి దిగిన తీరు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవ్వడంతో ఈ ఘటనపై తీవ్రమైన చర్చ నెలకొంది. యడ్లపాడు పోలీసుల దౌర్జన్యంపై రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఈ కేసు సుమోటోగా తీసుకుని, పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల దేశంలో నలుమూలల నుంచి వడ్డెర సమాజాన్ని ఏకం చేసి ఉద్యమం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, వడ్డెర సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటుండగాఏసీబీకి పట్టుబడిన టేక్మాల్ ఎస్సై

**పక్కా ప్రణాళికతో ఎస్సై రాజేష్**
**ను పట్టుకున్న ఏసీబీ అధికారులు**
**టేక్మల్ మండలం కు పట్టుకున్న**
**శని వదిలింది అంటున్న ప్రజలు**
**టపాసులు పేల్చూ సంబరాలు**
**నిర్వహించిన గ్రామస్తులు**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 18:** మెదక్ జిల్లాలో అవినీతి ఖాకీ ఏసీబీ వలలో చిక్కింది. టేక్మాల్ ఎస్సైగా గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న రాజేష్ ఓ కేసు విషయంలో బాధితుల నుండి 50 వేల రూపాయలను డిమాండ్ చేశారు. టేక్మాల్ మండలం గొల్లగూడెంకు చెందిన లింగం అనే వ్యక్తి కర్ణాటక నుండి హార్వెస్టర్ ను లీజుకు తీసుకొని నడిపిస్తున్నాడు.ఈ క్రమంలో హాసన్ మహ్మద్ పల్లి తండాకు చెందిన పాండు , పరశురామ్ అనే ఇద్దరు వ్యక్తులు హార్వెస్టర్ లోని సామాగ్రిని చోరీ చేశారు.ఈ విషయం పై హార్వెస్టర్ ఓనర్ లింగం టేక్మాల్ పోలీసులను ఆశ్రయించి పిర్యాదు చేశారు.దీంతో టేక్మాల్ ఎస్ఐ విచారణ చేపట్టారు హాసన్ మహ్మద్ పల్లి తండాకు చెందిన పాండు, పరశు రాములను విచారణ చేపట్టారు. ఈ కేసు విషయంలో కేసు నమోదుకాకుండా ఉండేందుకు ఎస్ఐ రాజేష్ బాధితుల నుండి 80 వేల రూపాయలను డిమాండ్ చేశారు. స్టేషన్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసేందుకు అని మొదట 30 వేలను తీసుకున్నారు.ఆ తర్వాత మరో 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీంతో టేక్మాల్ ఎస్సై రాజేష్ ఆకృత్యాలను సహించలేక బాధితులు విసిగెత్తి ఎసిబి అధికారులను ఆశ్రయించారు. పక్కా స్కెచ్ తో ఏసీబీ అధికారులు వలపన్నారు.ఈ రోజు టేక్మాల్ పోలీస్ స్టేషన్ లో బాధితుల ద్వారా 15 వేల రూపాయలను తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఒక్కసారిగా స్టేషన్ పై రైడ్ చేసి ఎస్ఐ రాజేష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో ఏసీబీ అధికారులకు చిక్కకుండా స్టేషన్ లోని ప్రహరీ గోడ దూకి పొలాల్లోకి పారిపోతుండగా ఏసీబీ అధికారులు వెంబడించి ఎస్ఐ రాజేష్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎస్ఐ రాజేష్ ను స్టేషన్ కు తరలించి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న టేక్మాల్ గ్రామస్థులు పోలీస్ స్టేషన్ కు చేరుకుని స్టేషన్ ఎదుట టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఖాకీ రూపంలో టేక్మాల్ కు పట్టిన శని వదిలిందంటూ వివరించారు. గతంలో 2015 వ సంవత్సరంలో ఇదే స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహించిన ప్రదీప్ కుమార్ కూడా అధికారులకు చిక్కడంతో గ్రామస్థులు సంబరాలు చేశారు.

# పెబ్బేరు కుమ్మర శాలివాహన మండల. యువజన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మండల అధ్యక్షుడు ఎస్ హర్షవర్ధన్**
**యువజన అధ్యక్షుడు సురేష్**



**పెబ్బేరు నవంబర్ 18 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఆదర్శ కాలనీలో శాలివాహన కుమ్మర కమ్యూనిటీ హాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు పిలుపుమేరకు వనపర్తి జిల్లా శాలివాహన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మండల కమిటీ. మరియు యువజన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన శాలివాహన మండల అధ్యక్షునిగా. సూర్యవంశం హర్షవర్ధన్. ప్రధాన కార్యదర్శిగా.బొడ్డుపల్లి కృష్ణ. కోశాధికారిగా. బొడ్డుపల్లి.వెంకటేష్. యువజన కమిటీ అధ్యక్షునిగా. సూర్యవంశం సురేష్. ప్రధాన కార్యదర్శిగా. ఏనికిచెర్ల శ్రీను. కోశాధికారిగా. సూర్యవంశం రఘు..ప్రచార కార్యదర్శులుగా. సూర్యవంశం ధర్మతేజ. సూర్యవంశం వెంకటేష్. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ. కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్నారు. మనమందరం ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని తెలిపారు. శాలివానులను బీసీ బీ నుండి బీసీఏలో కలిపేవరకు మన పోరాటం చేద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో. వనపర్తి జిల్లా శాలివాహన కమిటీ సభ్యులు.ఎస్ నరసింహ. బి పరుశరాముడు. బి వెంకటేశ్వర్లు. ఎస్ రాముడు. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు ఎస్ నాగన్న. ఎస్ శ్రీనివాసులు. కె పరు శరాముడు. కె శ్రీనివాసులు. కె.పరశురాముడు.కె .బాలరాజు. జి రాముడు. వెంకటేష్. మహేష్. రాముడు. రాజు. దశరథ. కర్ణకర్. శివ. వెంకటయ్య. కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి

**సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ**



**నల్గొండ నవంబర్ 18 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణ కేంద్రంలోని లిటిల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల నందు సైబర్ క్రైమ్ డి.ఎస్.పి లక్ష్మీనారాయణ, నల్లగొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి తో కలిసి సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డియస్పి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల సైబర్ మోసాల గురించి వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు ఏపీకే ఫైల్ మోసాలు డిజిటల్ అరెస్ట్ స్కాములు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్‌లు ఓటీపీ యూపీఐ సంబంధిత మోసాలు ఆన్‌లైన్ సోషల్ ఇంజినీరింగ్ ట్రాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాగే సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, మోసాలు ఎదురైనప్పుడు ఎక్కడ ఎలా నివేదించాలి, వ్యక్తిగత సమాచారం రక్షణ వంటి అంశాలపై కూడా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులకు ఎలాంటి అనుమానాస్పద లింకులు, యాప్స్, మెసేజ్‌లను ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, యస్.ఐ గోపాల్ రావు,సైబర్ క్రైమ్ యస్.ఐ విష్ణు,సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


## కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున సంతాపం




**భువనగిరి, నవంబర్ 18( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మాజీ కార్యదర్శివర్గ సభ్యులు, చౌటుప్పల్ మాజీ సర్పంచ్ కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కామ్రేడ్ భూపాల్ రెడ్డి చౌటుప్పల్ ప్రాంతంలో రైతుల, వ్యవసాయ కూలీల, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజలకు పక్షాన జీవితాంతం నిలబడ్డ ప్రజానాయకుడని అన్నారు. చౌటుప్పల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గ్రామంలో ప్రజలందరి సంక్షేమం కోసం, గ్రామ అభివృద్ధి కోసం విశిష్ట సేవలు అందించిన గొప్ప వ్యక్తిని అన్నారు. చౌటుప్పల్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సాగు నీరు కీలకమని భావించి పిల్లాయిపల్లి కాలువకోసం అనేక పోరాటాలు నడిపి కాలువను సాధించి రైతులకు సాగునీరు అందించి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి నారని అన్నారు. నిరంతరం ఎర్రజెండా రాజ్యం కోసం, దోపిడి రహిత సమాజం కోసం, సమ సమాజం కోసం పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ భూపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం వామపక్షవాదులు, ప్రజాతంత్ర వాదులు కృషి చేయాలని వారు తెలిపారు.

## వైభవంగా మాస కళ్యాణోత్సవం, ,కార్తీకమాస బోజనాలు

**పూజల్లో పాల్గొన్న పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు**



**మునుగోడు, నవంబర్ 18( ప్రభాత సూర్య):** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామ ఆలయములో మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల మాస కళ్యాణోత్సవం ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం వైభవంగా నిర్వహించారు.. గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు కుటుంబసభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు....కార్తికమాసం సందర్భంగా శివశక్తి పీఠం ఆధ్వర్యములో కార్తీకమాస వనబోజనాలు నిర్వహించారు. .అయ్యప్ప, హనుమాన్, శివ స్వాములు పాల్గొన్నారు..యడవల్లి సురేష్ కుమార్,శ్రీరామోజు వెంకటేశ్వర్లు, తంగెళ్ల బిక్షం, పెరుమాల్ల ప్రమోద్ కుమార్, బక్కతట్ల స్వామి, శివరాం, అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్,సతీష్, ముషం ప్రణీత్, స్వాములు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక ఇండస్ట్రీ ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**పెబ్బేరు నవంబర్ 18 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం శ్రీ వరసిద్ధి వినాయక ఇండస్ట్రను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఉండే మిశ్రమాన్ని పెబ్బేరులో పసుపు కారం కొబ్బెర పొడి అల్లం పేస్టు నువ్వుల పొడి ప్రజలకు అందుబాటులో ఉంచిన వరసిద్ధి ఇండస్ట్రీ . పార్ట్నర్స్ ధూపం రంగస్వామి. జానంపేట చంద్రశేఖర్. ఆచోలి ఎల్లయ్య శెట్టి. బోలీ రాముడు వారు ప్రజలకు నాణ్యమైన ప్రొడక్ట్స్ అందించి సరసమైన ధరలకు ప్రజలకు సప్లై చేయాలని వారికి ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో. కొంతం దయాకర్ రెడ్డి. రంజిత్. పరశురాముడు. కురుమన్న. వెంకట్. దాసు. నరసింహ. ధూపం రాజాలింగం. దశరథం. చిరంజీవి. సింగోటం. టి.ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సంబంధమే.! హత్యకు దారి.!!

**నర్సాపూర్ లో ఘటన..9 సార్లు**
**పొట్టలో పొడిచి గొంతు కోసిన వైనం**
**అసాంఘిక కార్యకలాపాలకు రాయరావు చెరువు అడ్డ**
**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**








**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 18 :** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని రాయరావు చెరువు వద్ద ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన షారుక్ అన్సారి(25) అనే వ్యక్తి ప్లంబర్ పని చేస్తూ నర్సాపూర్ పట్టణంలో జీవిస్తున్నారని తెలుస్తుంది. అయితే నర్సాపూర్ పట్టణంలోనే జీవిస్తున్న మరో వ్యక్తి శబ్బర్ వ్యక్తిగత కక్షతో అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపినట్లు పోలీసుల ద్వారా సమాచారం అందింది. ఈయన భార్యతో ఫారుక్ అన్సర్ కి ప్రేమ వ్యవహారం నడుస్తున్నట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారం అంతా హత్య చేయబడిన షారూఖ్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బయటపడినట్లు పోలీసులు పేర్కొన్నారు. రాత్రి కొంత మందితో కలిసి శబ్బర్ తన భర్తను హత్య చేసినట్లు మృతుని భార్య సల్మా పోలీసులకు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇక్కడి నుండే అసలు కథ మొదలైంది. షారుఖ్ అన్సారి తన భార్య ప్రసవానికి వెళ్లిన నుండి అప్ష బేగం వద్దే ఉన్నట్లు తెలిసింది. వీరి అక్రమ సంబంధం కోసం చాల సార్లు పెద్ద మనుషుల మధ్య మాట్లాడి సర్దుబాటు చేసినా.. షారుఖ్ ఖాన్ అన్సారి అక్రమ సంబంధం కొనసాగించారని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే జైలు నుండి విడుదలైన శబ్బర్ కు ఈ విషయం తెలవగా నిన్న రాత్రి 9 గంటల వరకు ఈ విషయం కోసమే పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడదామని పిలిచిన రాలేదని, ఇదే విషయం మనసులో పెట్టుకున్న శబ్బర్ కోపోద్రికుడై తన భార్యతోపాటు బంధువులందరిని తీసుకొని రాయరావు చెరువు వద్దకు వెళ్లారని, ఇదే క్రమంలో తన భార్యతో షారుక్ ఖాన్ కి ఫోన్ చేయించి రాయరావు చెరువు వద్దకు పిలిచారని పోలీసులు తెలిపారు. ఆప్ష ఫోన్ చేయడంతో షారుఖ్ అన్సారి వారి వద్దకు వెళ్లాడు. దీంతో శబ్బర్ తనతో పాటు తెచ్చుకున్న కత్తితో షారుక్ అన్సారి ని 9 సార్లు పొట్టలో పొడిచి గొంతు కోసి చంపాడని పోలీసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సల్మా బేగం రాయరావు చెరువు వద్దకు వెళ్లి చూడగా తన భర్తను షబ్బీర్ చంపివేశాడని నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పోలీసులు తెలిపారు.

# సంగారెడ్డిలో ఉద్యోగ మేళా
# యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి

**నాలుగు కంపెనీలు పాల్గొననున్నట్టు**
**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రకటన**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 18:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థసర్ప్ (ఇ.జి.యం.యం) ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి జ్యోతి తెలిపారు. ఈ మేరకు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో నవంబర్20. 2025 (గురువారం) ఉదయం 10 గంటలకు, పాత డిఆర్డిఏ కార్యాలయం, బైపాస్ రోడ్, సంగారెడ్డి వద్ద మేళా జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగ మేళాలో మొత్తం నలుగు ప్రైవేటు కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నాయని వివరించారు. జీపీతో, బ్లైంకిట్, జి ఫోర్ ఎస్ , డి మార్ట్ కంపెనీలు మొత్తం 290 ఖాళీలకు ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని అన్నారు.జీపీతో కంపెనీలో పికర్ మరియు ప్యాకెర్ పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు 18–30 సంవత్సరాల మధ్య వయస్సుతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీస వేతనం రూ 14, 229 నుండి రూ 15,000 వరకు ఉంటుందని పేర్కొన్నారు. బ్లైంకిట్ సంస్థలో డెలివరీ రైడర్ పోస్టులకు 50 ఖాళీలు ఉంటాయని, కనీస వేతనం రూ 10, 000 గా నిర్ణయించబడిందనిజి ఫోర్ ఎస్ తెలిపారు. పటాన్‌చెరువులో పనిచేయనున్న జి ఫోర్ ఎస్ సంస్థలో సెక్యూరిటీ గార్డ్స్ నియామకానికి 40 పోస్టులు ఖాళీగా ఉండగా, 10వ తరగతి పాస్ అయిన 18 35 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని జిల్లా సంస్థ వెల్లడించింది. అదే విధంగా డి మార్ట్ సంస్థలో పికర్, ప్యాకెర్, ప్రమోటర్స్ పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి లేదా అంతకంటే పై అర్హత కలిగిన 18 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అనుభవ ధ్రువపత్రాలు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సేర్ప్ అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు , జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది ఏజాజ్ అహ్మద్ – 9966464500 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- సెర్ప్(ఇ.జి.యం.యం), సంగారెడ్డి జిల్లా
ఉద్యోగ మేళా పత్రికా ప్రకటన
తేది:-18-11-2025

జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేయునది ఏమనగా, తేది 20.11.2025 రోజు గురువారం ఉదయం 10.00 గంటలకు పాత డి.ఆర్.డి.ఏ కార్యాలయం, బైపాస్ రోడ్, సంగారెడ్డి నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- (ఇ.జి.యం.యం) వారి ఆధ్వర్యములో గ్రామీణ నిరుద్యోగ యువతి యువకులకు ప్రైవేటు కంపెనీల లో పని చేయుటకు గాను ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి ఉద్యోగ మేళా లో 04 ప్రైవేటు కంపెనీలు పాల్గొంటారు, ఆ కంపెనీల లో ఉద్యోగం కోసము ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసుకోవడం జరుగుతుంది.

| క్ర. సం ఖ్య | కంపెనీ పేరు | మొత్తం ఖాళీ సంఖ్య | ఉద్యోగ అర్హత | | | వయోపరిమితి | పనిచేయవలసిన ప్రదేశం |
|---|---|---|---|---|---|---|---|
| | | | హోదా | ఉద్యోగ అర్హత | కనీస జీతం | | |
| 1 | Zepto | 100 | పికర్ అండ్ ప్యాకర్ | 10వ తరగతి పాస్, మరియు ఆపై | రు. 14,229/- నుండి 15,000/- మరియు ఇన్సెంటివ్స్ | 18 సం. నుండి 30సం. వరకు | హైదరాబాద్ |
| 2 | Blinkit | 50 | డెలివరీ రైడర్ | 10వ తరగతి పాస్ మరియు ఆపై | రు.10,000/- | 18సం. నుండి 30సం. వరకు | హైదరాబాద్ |
| 3 | G4S | 40 | సెక్యూరిటీ గార్డ్స్ | 10వ తరగతి పాస్ | 17,300/- | 18సం. నుండి 35సం. వరకు | పటాన్ చెరువు |
| 4 | D-Mart | 100 | పికర్ అండ్ ప్యాకర్ అండ్ ప్రమోటర్స్ | 10వ తరగతి పాస్ మరియు ఆపై | రు.12,000/- నుండి 18,000/- మరియు ఇన్సెంటివ్స్ | 18సం. నుండి 25సం. వరకు | |

కావున 10వ తరగతి పాస్ మరియు ఆపై పూర్తి చేసిన 18-35 సం.రాల వయస్సు కలిగిన యువతి యువకులు తేది 20.11.2025 రోజు గురువారం ఉదయం 10.00 గంటలకు పాత డి.ఆర్.డి.ఏ కార్యాలయం, బైపాస్ రోడ్, సంగారెడ్డి నందు ఇంటర్వ్యూలకు సంబందిత విద్యార్హత జిరాక్స్ కాపీలు, అనుభవ దృవీకరణ పత్రాలు,ఆదార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ మరియు పాస్ ఫోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కాగలరు, ఇట్టి సదవకాశమును నిరుద్యోగ యువతి యువకులందరూ ఉపయోగించుకోగలరని కోరనైనది.

డి.ఆర్.డి.ఓ
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-సెర్ప్
సంగారెడ్డి జిల్లా

Ajaj Ahmed
9966464500


# మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా పై అవగాహన

**నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమము**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 18 :** నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా పై జేఎన్టీయూ యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయముతో సంగారెడ్డి జిల్లా లో మాదక ద్రవ్యాల మహిళా శిశు సంక్షేమ అక్రమ రవాణా ను అరికట్టేందుకు మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థల మరియు విశ్వవిద్యాలయాలలో "యాంటి డ్రగ్ కమిటీలు" ఏర్పాటు చేసుకోవాలని ఏదేని అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా యంత్రాంగానికి తెలియపర్చాలని కోరారు. సంగారెడ్డి జిల్లా ను మాదక ద్రవ్య రహిత జిల్లా యే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. అదనపు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా ఉండాలని కల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వము "మిషన్ పరివర్తన" కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి యువతను ఉద్దేశించి కుమారిమాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమము యందు ఎక్సైజ్ సీఐ జోగిపేట్ సాగర్ రెడ్డి, జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వనాథ్ రాజు దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేషం, నషాముక్తుభారత్ అభియాన్ కమ్యూనిటీ ఎద్యుకేటర్ ఉమేరా సహిష్ట ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ మరియు మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 53వ జిల్లా స్థాయి బాల విద్య వైజ్ఞానిక సదస్సు




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 18 :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని జుజాల్పూర్ లో ఉన్న ఈ తక్షల ప్రాంగణంలో 53వ జిల్లా స్థాయి బాల విద్యా వైజ్ఞానిక సదస్సు ప్రదర్శనలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిఇఓ ఎస్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కార్ మాట్లాడుతూ భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించేందుకు విద్యార్థులు సైన్స్ పట్ల శ్రద్ధ కనబరిచి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో అగ్రగామిగా భారతదేశం నిలిచేందుకు విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో హైదరాబాద్ ఐఐటి ఏర్పాటు చేసేందుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రామచంద్రాపురం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసి ఐఐటీని సాధించామని తెలిపారు. మారుమూల ప్రాంతంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు, ఐటిఐ ఏటీసీ సెంటర్, మోడల్ డిగ్రీ కళాశాలలో పిజి సెంటర్ ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా నారాయణఖేడ్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థులు కష్టపడి చదువుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఉద్యోగ నియామకాల్లో అత్యధిక శాతం నారాయణఖేడ్ నుండి ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపీ,ఎమ్మెల్యేల సహకారంతో నారాయణఖేడ్లో మొట్టమొదటిసారిగా జిల్లా విద్యా వైజ్ఞానిక సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో 700 వరకు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించేందుకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. విద్యార్థులకు మూడు రోజులపాటు నారాయణఖేడ్లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, వైజ్ఞానిక సదస్సుకు ఏర్పాటుచేసిన టీం సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాటి మనిషికి సాయం చెయ్యడం లో ఎంతో నిబద్ధత, క్రమశిక్షణ చూపించే మంచి మనసున్న వ్యక్తి

**మెగా అభిమాని గాలిపేల్లి కుమార్**



**హైదారాబాద్, నవంబర్ 18( ప్రభాత సూర్య ):** హైదారాబాద్ లో చలికి వణుకుతున్న తండ్రి వయసున్న పెద్దాయన అన్న తినాక పైసలు లేక తిండికి అల్లాడుతు గాలిపేల్లి కుమార్ ను చూసి బిడ్డ నాకు ఆకలేస్తుంది కొంచెం అన్న వుంటే పెట్టిస్తావా అని అడిగాడు కుమార్ వెంటనే చలించి పోయి ఎల్ బి నగర్ చౌరస్తా మెహిపిల్ బిర్యాని పాయింట్ లొ బిర్యాని వాటర్ బాటిల్ తీసుకుని వచ్చి ఆయనకు ఇచ్చి కడుపు ని పాడు.మీ కుటుంబం లో ఏ సంతోషకరమైన సందర్భం ఉన్నా పేద కుటుంబాలకు సాయం చేసే మంచి ఆలోచన చేసే ఉన్న వారు గాలిపేల్లి కుమార్ ను సంప్రదించగలరు 9959506997 ఎప్పుడు ఎల్లప్పుడు మీ అందరి మంచి కోరుకునే గాలిపేల్లి కుమార్

## లక్కీడీప్, లాటరీలకు పాల్పడితే కఠిన చర్యలు

**–చౌటుప్పల్ సీఐ జీ.మన్మధ కుమార్**



**చౌటుప్పల్. నవంబర్ 18. ప్రభాత సూర్య :** ప్రజలు ఎవరైనా చట్ట వ్యతిరేకమైన లక్కీడీప్, లాటరీలు, చీటీలు వంటివి నిర్వహిస్తూ ప్రజలను మోసం చేసే పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ మధ్యకాలంలో చట్ట వ్యతిరేకంగా విపరీతంగా లక్కీ డిప్ లు అని, లాటరీలు అని, ప్రజల యొక్క ఆశలను ఆసరాగా చేసుకుని, మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి అని ప్రజలను మభ్యపెడుతూ కేవలం కొంత మొత్తంలో అమౌంట్ చెల్లిస్తే ఫ్రీగా ప్లాట్లు గెలుచుకోవచ్చు అని, కొత్త కొత్త బైకులు గెలుచుకోవచ్చు అని, వివిధ రకాల వస్తువులు గెలుచుకోవచ్చు అని, పెద్ద మొత్తంలో అమౌంటు గెలుచుకోవచ్చు అని ఆశ చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతూ చట్ట వ్యతిరేకంగా లాటరీలు అని, లక్కీ డిప్ లు అని, చీటిలు డ్రా తీయబడును అని వివిధ రకాలుగా ప్రజలను మోసం చేసే కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎవరైనా ప్రజలను, ప్రభుత్వాలను మోసగించే విధంగా ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు చేస్తే వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ లాటరీలు చట్ట విరుద్ధమని ప్రజలను మోసం చేయడానికి వీటిని ఉపయోగిస్తున్నారని తెలిపారు.ప్రజలు కూడా ఇటువంటి వాటి పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలని సీఐ తెలియజేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మంగళవారం పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా సీఐ మన్మధ కుమార్ తెలియజేశారు.

## నాయీ బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి :

**బీసీ,ఎస్సీ,ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్.**
**నాయీ బ్రాహ్మణుల డిమాండ్లు నెరవేర్చాలి**
**నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునుంతల బాలకృష్ణ.**




**హైదరాబాదు, నవంబర్ 18( ప్రభాత సూర్య):** నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునుంతల బాలకృష్ణ ఆధ్వర్యంలో నేడు ఎల్బీనగర్ చౌరస్తా నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు తలపెట్టిన నాయి బ్రాహ్మణ జన జాగృతి పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్ విచ్చేసి మహనీయులు జ్యోతిరావు పూలే,రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం. వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తమ హక్కుల కోసం వారు సమాజంలో ఎదుర్కొంటున్న వివక్ష, నాయి బ్రాహ్మణ జన జాగృతి ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ వారి పక్షాన నిలబడి, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారికి అండగా ఉంటానని తెలిపారు. రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తూ,అగ్రవర్ణాల రాజ్యంపై యుద్ధం చేసేందుకు నేనెప్పుడూ ముందుంటానని రానున్నది బహుజనుల రాజ్యమేనని, పోలీసులు పాదయాత్రని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు.అనంతరం జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునంతల బాలకృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కొరకై మా సామాజిక వర్గం పై జరుగుతున్న వివక్ష, మా కులవృత్తిపై కార్పొరేట్ శక్తులు ప్రవేశించి మా బ్రతుకుతెరువుపై దెబ్బ కొడుతున్న దానికి నిరసనగా.. అదేవిధంగా బీసీ సామాజిక వర్గంలో అత్యంత వెనుకబడిన మా నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని చౌరస్తాలలో ఏర్పాటుకు ఐదు నుంచి పది లక్షల వరకు వడ్డీరేని రుణాలను మంజూరు చేయాలని, ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వాలని,బిసి 42% రిజర్వేషన్లు ఉప వర్గీకరణ చేసి నాయి బ్రాహ్మణులకు సామాజిక న్యాయం చేయాలనే ప్రధాన డిమాండ్లతో తలపెట్టిన నేటి నాయి బ్రాహ్మణుల పాదయాత్రకు ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి ప్రారంభ దశలోనే పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్య పరిష్కరం కొరకు ప్రభుత్వం పై నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, పోలీసులు ఇట్టి పాదయాత్ర కార్యక్రమాన్ని దౌర్జన్యం గా అడ్డుకోవడం ఏదైతే ఉందో దీన్ని తీవ్రంగా ఖండిస్తూ.. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుడతామని, ప్రజా పాలనలో ప్రజల విజ్ఞప్తులు వినే పరిస్థితులు లేవని ఉప్పునుంతల బాలకృష్ణ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు .ఎల్బీనగర్ చౌరస్తా లో ప్రారంభ దశలోనే నాయి బ్రాహ్మణ జన జాగృతి పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు, నాయి బ్రాహ్మణులు పోలీసులు అడ్డుకున్న సరే మా కార్యక్రమాన్ని పూర్తిచేస్తామనే శపథంతో వివిధ మార్గాల ద్వారా వాహనాలు మరియు ఇతర మార్గాల ద్వారా గమ్యానికి చేరుకొని ట్యాంక్ బండ్ దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి వినతిపత్రం సమర్పించిన నాయి బ్రాహ్మణులు.. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిళ్ళ ప్రవీణ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్, సలహాదారుడు కొత్తపల్లి రవి, నాయకులు పి. బిక్షపతి, ఎం.ప్రవీణ్, శ్రీకాంత్,యాదగిరి, మధు, హరీష్, రాజు, కొలనుపాక రాములు, నాగపురి, సికిలమెట్ల శ్రీనివాస్, ఆంజనేయులు, కిరణ్, నరేష్, హేమెంధర్, సత్యనారాయణ,రాసమల్ల శివలింగం , మహిళలు, ఎస్సీ, ఎస్టీ ,బీసీ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను మోసం చేయొద్దు





రైతులను ఇబ్బందులకు గురి చేస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవు.


ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు నవంబర్18 ప్రభాత సూర్య వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో ఇక్కడి ప్రజలకే కాకుండా చుట్టుపక్కనున్న వివిధ మండలాల ప్రజల చిరకాల కోరికైన 30 పడకల ఆసుపత్రి తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.. సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.గత పాలకులు ఈ ఆసుపత్రి విషయంలో ప్రజలను మోసం చేసిందే కాకుండా ఇప్పుడు తమ ప్రభుత్వం వస్తే 100 పడకల ఆసుపత్రి తెస్తామని మాజీ మంత్రి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మంగళవారం ఎమ్మెల్యే పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మొదటగా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీరంగాపూర్ మండలంలోని తాటిపాముల, కంబాలాపూర్, నాగరాల, శ్రీరంగాపూర్, నాగసానిపల్లి, శేరుపల్లి, జానంపేట, పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి, గుమ్మడం, గుమ్మడం తండా, బున్యాదిపూర్, పాతపల్లి, సూగూరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పాతపల్లిలో కొత్త గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, ఈర్లదిన్నె గ్రామంలో అయిదుగురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని ఆయా కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం పెబ్బేరు పట్టణంలోని పీహెచ్ సిలో రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు గదుల ప్రారంభించారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాన పనులను పరిశీలించారు. జర్నలిస్టు కాలనిలో వాటర్ పైపు లైన్ కు భూమిపూజ చేశారు. సూగూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో శ్రీరంగాపురం, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జగిత్యాల:** రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్, అంతర్గాం,తాటిపల్లి చల్ గల్( ఎఎంసీ), మోరపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని,తూకం విధానాన్ని,17% తేమశాతం నిర్వహణను మరియు కేంద్రాల వద్ద వసతులను సమీక్షించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని,కేటాయించిన క్లస్టర్ అధికారులు రైతులకు అవసరమైన సేవలు, తాగునీరు, బరువు యంత్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోలు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి, డిసిఓ మనోజ్ కుమార్, డిఎం జితేందర్ ప్రసాద్, మండల తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ పాటుపడలి




జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్

కలెక్టరేట్లో 'నషా ముక్త్ భారత్ ' అభియాన్ ప్రతిజ్ఞ

జిల్లా అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది , విద్యార్థులచే మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ

**జగిత్యాల :** డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశమందిరంలో నషా ముక్త భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవ సంధర్భంగా జిల్లా అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది , విధ్యార్థులచే మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ,డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ ,మన వంతుగా కృషి చేయలని అయన తెలిపారు. యువత మాదకద్రవ్యాల అలవాటు కు దూరంగా ఉండాలని డ్రగ్స్ మహమ్మారి జీవితాలను నాశనం చేస్తుందని తెలిపారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. చెడు వ్యసనాలకు గురైన వ్యక్తి బయటకు రాలేదని, మానసికంగా, ఆరోగ్యంగా దెబ్బతింటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డిడబ్ల్యువో బోనగిరి నరేష్, డిఏంఎహెచ్వో ప్రమోద్ కుమార్, ఎస్సి,ఎస్టీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బిసి వెల్ఫేర్ అధికారిణి సునీత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కల్వకుంట్ల

ఆయన కుటుంబానికి మాట్లాడే హక్కు లేదు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల :** కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కల్వకుంట్ల కుటుంబానికి మాట్లాడే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఏర్పాటు అయిన నాటి నుండి కల్వకుంట కుటుంబంలోని తండ్రి, కొడుకులు ఎమ్మెల్యేలు గా ఎన్నికైన నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న కల్వకుంట్ల తారక రామారావు కోరుట్ల ఎమ్మెల్యేగా ఉన్న కల్వకుంట్ల సంజయ్ లు సన్నిహితులమని చెప్తూ ముత్యంపేట లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్మించిన చక్కెర కర్మాగారాన్ని మూసి వేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబాన్ని కాదా అని అన్నారు. కొండ్రి కర్ల వంతెన నిర్మించారా ? మెట్ పల్లి డిగ్రీ కాలేజీని నడవకుండా చేశారు కదా ? జువ్వాడి రత్నాకర్ రావు మంత్రిగా ఉన్న సమయంలో కోరుట్ల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఉమ్మడి రాష్ట్రంలోనే రెండోదిగా పశు వైద్య కళాశాలను మంజూరు చేయించారని కానీ కల్వకుంట్ల కుటుంబం తమ స్వార్థంతో నియోజకవర్గంలో నడుస్తున్న తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను ఇక్కడి నుంచి హైదరాబాద్ తరలించి కల్వకుంట్ల కుటుంబ వ్యాపారం చేసుకుంటున్నది వాస్తవం కాదా అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు నయీం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిషన్ సెల్ జిల్లా కార్యదర్శి పోతుగంటి శంకర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కం చంద్ర శేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసీద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జు,సరుగు సురేష్ , సులేమాన్, అరవింద్, ఏ.ఆర్ అక్బర్,రవీందర్,సత్యం తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ ( డి) పార్టీ అధికారంలోకి రావడమే ముఖ్య లక్ష్యం


–టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** టిఆర్ఎస్ (డి) ఫిబ్రవరిలో చేపట్టే ప్రజా చైతన్య పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజా సమస్యలనే మేనిఫెస్టోగా రూపొందించి 2029 జనరల్ ఎలక్షన్ లో పోటీ చేస్తాం.తెలంగాణలో అధికారంలోకి వస్తాం సామాజిక తెలంగాణ సాధించబడలేదు. సామాజిక తెలంగాణ అనే పదం తెలంగాణలో లేనేలేదు. బహుజన వాదం బలపడలేదు. ఏ వర్గము సంతోషంగా లేదు. అధికార పక్షం సతమతమవుతూ నూతన ప్రాజెక్టులు రాక లోటు బడ్జెట్ తో సంక్షేమాన్ని అభివృద్ధిని ముందుకు తీసుకుపోలేకపోతుంది. పరిపాలన నియంత్రణ కోల్పోయింది. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ కలహాలతో అవినీతిలో కూరుకు పోయింది. బిజెపి ఇద్దరు కేంద్రమంత్రులున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించక రాష్ట్రానికి కావాల్సిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసి కేంద్రం నుండి తీసుకురాలేక రాజకీయ కక్షలతో ముందుకు పోతున్న ఈ తరుణంలో బిజెపి రాష్ట్రంలో బలపడలేక వర్గ పోరుతో ఐక్యతను సాధించలేక సతమతమవుతున్నది. ఈ సందర్భంలో తెలంగాణ ప్రజలకు ఏకైక దిక్సూచిగా ఒక వెలుగునిచ్చే దీపం వలే ప్రత్యామ్నాయ పార్టీగా టిఆర్ఎస్ ( డి) పనిచేసి ప్రజల మనల్ని పొంది అధికారంలోకి వచ్చి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగేండ్ల రేణుక, ప్రధాన కార్యదర్శి గైని లక్ష్మీబాయి, జిల్లా ఉపాధ్యక్షులు కుంజా రమాదేవి, కొమరం సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా హేమలత, అజ్మీర పార్వతి, మడివి జ్యోతి మౌనిక, జిల్లా కమిటీ సభ్యులు కారం రామమ్మ, రాధా, అన్నపూర్ణ, జ్యోతి, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అక్రమ కేసులతో ఇబ్బందులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన యువకుడు

అక్రమ కేసులతో వేధింపులు చేస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు





**మర్రిగూడ/నవంబర్ 18ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలానికి చెందిన సిద్దగోని వెంకటేష్ (30) తనపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి పరువు ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారంటూ తెలంగాణ మానవ హక్కుల సంఘం కమిషన్‌కు పిర్యాదు చేశారు. డైరీ నెంబర్ 6064/ /2025 ద్వారా ఆయన ఫిర్యాదును కమిషన్ స్వీకరించింది. వెంకటేష్ వివరాల ప్రకారయి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో 2019లో నమోదు అయిన క్రైమ్ నం. 20/2019, సెక్షన్ 380 ఐపీసీ చోరీ కేసులో తన పేరును 3 గా రిమాండ్ రిపోర్ట్ లో చేర్చరాని తెలిపారు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేకపోయినా నాంపల్లి సీఐ దూది రాజు, చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి తమపై విద్వేషపూరితంగా వ్యవహరించి పరారీలో ఉన్నట్టుగా చూపించారని అన్నాడు. గతంలో గ్రామానికి చెందిన నిరుపేద వ్యక్తి బేర రాములు ఇంటి విషయంలో తప్పుడు కేసులు పెట్టారని, ఆ అంశంపై తాను రాసిన వార్తలు, వీడియోలు, మానవ హక్కుల కమిషన్‌కు చేసిన /1472/2025 ఫిర్యాదు నేపథ్యంలోనే తనపై ప్రతీకార చర్యగా ఈ చోరీ కేసులో పేరు చేర్చారని సిద్దగోని వెంకటేష్ ఆరోపిస్తున్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో "1 మరియు 2 చోరీ చేసిన సొమ్మును వెంకటేష్ వద్దకు తీసుకువచ్చి కొనమని చెప్పినా కొనలేదు" అని తప్పుడు వివరాలు నమోదు చేశారంటూ ఆయన మండిపడ్డారు. తనపై ఏ అంశంలోనూ ఆధారాలు లేకుండానే అక్రమ కేసులు నమోదు చేసి కస్టోడియల్ హింసకు గురిచేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. అందువల్ల ఈ వ్యవహారంపై నాంపల్లి సీఐ దూది రాజు, చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తిపై విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని మానవ హక్కుల సంఘం కమిషన్‌ను సిద్దగోని వెంకటేష్ పిర్యాదు లో పేర్కొన్నారు

## షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి



**మర్రిగూడ నవంబర్ 18ప్రభాత సూర్య** ఏలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతు ఎకరాకు 7 క్వింటాలే పత్తి అమ్ముకోవాలనే నిబంధనలు తీసివేయాలన్నారు.రైతుకు ఇష్టం వచ్చిన దగ్గర అమ్ముకునే వేసులుబాటును కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుప్పాల యాదయ్య, అంజయ్య, శ్రీరాములు,దేవరకొండ సత్తయ్య, విజయరాజు,చిన్న,మల్లేష్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లక్రితం నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష రద్దు

హైదరాబాద్

పదేళ్ల క్రితం నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసిన గ్రూప్-2 నియామకాలను రద్దు చేస్తూ మంగళవారం హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఓఎంఆర్ షీట్‌లో సమాధానాలు గుర్తించే పార్ట్-బీలో ట్యాంపరింగ్ చేసిన వారిని కూడా ఉద్యోగాలకు ఎలా ఎంపిక చేస్తారని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)ను ప్రశ్నించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫారసులకు విరుద్ధంగా నియామకాలు చేపట్టారంటూ కమిషన్‌ను తప్పుబట్టింది. డబుల్ బబ్లింగ్, వైట్‌నర్, ఎరైజర్ వినియోగించిన పత్రాల మూల్యాంకనం చెల్లదని స్పష్టం చేసింది. 2019లో వెల్లడించిన ఫలితాలు చట్ట విరుద్ధమని పేర్కొంది. హైకోర్టు ద్వి సభ్య ధర్మాసనం, సాంకేతిక కమిటీ సిఫారసులను పాటిస్తూ తిరిగి మూల్యాంకనం చేయాలని కమిషన్‌ను ఆదేశించింది. ఈ ప్రక్రియంతా 8 వారాల్లో పూర్తి చేయాలని తేల్చిచెప్పింది.

**ఆరు పిటిషన్లు విచారించిన హైకోర్టు**

గ్రూప్-2 కింద 1,032 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2015లో నోటిఫికేషన్ జారీ చేసింది. తర్వాత 2016లో అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయగా, నవంబర్‌లో పరీక్షలు నిర్వహించారు. ప్రశ్నపత్రం బుక్లెట్, ఓఎంఆర్ షీట్లకు పొంతనలేవన్న ఆరోపణలు రావడంతో ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. బుక్లెట్ నంబర్, ఓఎంఆర్ నంబర్ ఒకటే ఉండాలని అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు భావించడంతో ఈ గందరగోళం తలెత్తిందని కమిటీ 2017లో నివేదిక సమర్పించింది. పార్ట్%-%బీలో జవాబులకు ట్యాంపరింగ్, వైట్‌నర్ వాడితే ఆ పేపర్లను మూల్యాంకనం చేయవద్దని సిఫారసు చేసింది. కమిటీ సిఫారసులపై కొందరు సింగిల్ జడ్జి, తర్వాత ద్వి సభ్య ధర్మాసనాన్ని ఆశ్రయించారు. సాంకేతిక కమిటీ సిఫారసులను పాటించాల్సిందేనని ద్వి సభ్య ధర్మాసనం 2019లో తీర్పు చెప్పింది. అయినా అందుకు విరుద్ధంగా పత్రాలను మూల్యాంకనం చేశారంటూ సూర్యాపేట జిల్లా మట్టపల్లి మండలం చెన్నాయపాలెంకు చెందిన భూక్యా ప్రియాంకతోపాటు మరికొందరు హైకోర్టులో 2019లో ఆరు రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక మంగళవారం తీర్పు వెలువరించారు.




**వాదనలు సాగాయిలా..**

పిటిషన్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఓఎంఆర్ షీట్లలో వైట్‌నర్, ఎరైజర్ వినియోగించిన అభ్యర్థుల పత్రాలను మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధం. హైకోర్టు తీర్పునకు విరుద్ధంగా ట్యాంపరింగ్ జరిగిన జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారు. కీలకమైన గ్రూప్%-%2 అభ్యర్థుల ఎంపిక లోపభూయిష్టంగా జరిగింది. తిరిగి మూల్యాంకనం చేసేలా కమిషన్‌ను ఆదేశించాలి. గ్రూప్%-%2 నియామకాలను రద్దు చేయాలి..'అని విజ్ఞప్తి చేశారు. కమిషన్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ద్వి సభ్య ధర్మాసనం తీర్పు మేరకే కమిషన్ పరీక్షలు నిర్వహించింది. ఓఎంఆర్ షీట్లను ఆటోమేటిక్ స్కానింగ్ విధానం ద్వారా మూల్యాంకనం చేసినందున ఎవరూ జోక్యం చేసుకోవడం సాధ్యంకాదు. ఇప్పటికే ఎంపికై నియమితులైన వారంతా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు నియామకాలకు భంగం కలిగితే పరిపాలనా గందరగోళానికి దారితీస్తుంది. పరీక్షల్లో ఎంపిక కాని వారు కోర్టును ఆశ్రయించారు..'అని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ఇటీవల తీర్పును రిజర్వు చేసి, మంగళవారం తీర్పు వెలువరించారు.

**ఇది కమిషన్ తప్పుడు నిర్ణయమే..**

'జవాబు పత్రాల ట్యాంపరింగ్ జరిగిందని తెలుస్తున్నప్పుడు వాటిని మూల్యాకనం చేయడం కమిషన్ తప్పుడు నిర్ణయమే. నోటిఫికేషన్‌లోనూ ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొని పాటించకపోవడం వైఫల్యమే. పార్ట్%-%బీలోని జవాబుల మూల్యాంకనంపై కమిటీ నిషేధం విధించింది. ఆటోమేటెడ్ యంత్రాల ద్వారా చేసిన మూల్యాంకనంలో లోపాలకు తావులేదన్న కమిషన్ వాదనను అనుమతించలేం. ఓఎంఆర్ షీట్ పార్ట్%-%ఏ లోని ప్రశ్నల మూల్యాంకనానికి మాత్రమే హైకోర్టు, సాంకేతిక కమిటీ అనుమతించాయి. పార్ట్%-%బీలోని ప్రశ్నలను మూల్యాంకనం చేసే అధికారం కమిషన్‌కు ఎంతమాత్రం లేదు. ప్రభుత్వ నియామకాల్లో పారదర్శకత, సమానత్వం ఉండాలని సుప్రీంకోర్టు చెప్పిన తీర్పు ఇక్కడ వర్తిస్తుంది. కమిషన్ చట్టబద్ధమైన అధికార పరిధిని దాటి వ్యవహరించడాన్ని స్వాగతించలేం. 2019 అక్టోబర్ 24న విడుదల చేసిన ఎంపిక జాబితాను రద్దు చేస్తున్నాం..'అంటూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు

# కడసారి చూసేందుకు..

హైదరాబాద్/న్యూఢిల్లీ/ముషీరాబాద్/ నాంపల్లి:

కడసారి తమ వారిని చూసుకునేందుకు, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు 38 మంది మదీనాకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు నాంపల్లిలోని హజ్ భవన్‌కు వారంతా వచ్చారు. శంషాబాద్ఎయిర్‌పోర్ట్ నుంచి రాత్రి ఒంటి గంటకు విమానంలో బయలుదేరారు. వీరంతా బుధవారం ఉదయం మదీనాకు చేరుకుంటారు. సోమవారమే అక్కడకు వెళ్లిన మంత్రి అజహరుద్దీన్, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి.షఫీవుల్లా, ఇతర ప్రభుత్వ అధికారులు మదీనాకు వచ్చేవారికి దగ్గరుండి ఏర్పాట్లు చేస్తారు. అయితే ప్రమాదం జరిగి 30 గంటలు దాటుతున్నా, బంధువులను ఎంత మందిని మదీనాకు తీసుకువెళ్లాలి అనేదానిపై హజ్ కమిటీ జాప్యం చేస్తుందని బాధిత కుటుంబాల బంధువులు మంగళవారం ఉదయం మాజీ హోంమంత్రి మహమూద్ ఆలీ, ఎమ్మెల్యే తనయుడు ముఠా జైసింహ దృష్టికి తీసుకువెళ్లారు. వారు వెంటనే విద్యానగర్ నుంచి నేరుగా నాంపల్లిలోని హజ్ భవన్‌కు చేరుకొని హజ్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ సభ్యులు, బంధువుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఒక దశలో బంధువులు ధర్నాకు దిగారు. దీంతో స్పందించిన ప్రతినిధులు ఎంత మంది వెళతారో జాబితా ఇవ్వాలని కోరగా బంధువుల లిస్టును వారికి సమర్పించారు. అందులో 34 మందిని ఎంపిక చేశారు. వీరితోపాటు నలుగురు అధికా రులు కూడా వెళుతున్నారు. విద్యానగర్ నుంచి మహ్మద్ సోహెబ్, ఇబ్రహీం షరీఫ్, సాదిజ్‌పాషా, షేక్ రషీద్, మునీర్ అహ్మద్, ఇర్ఫాన్ షరీఫ్, గౌస్ షేక్, అబ్దుల్ ఇర్షాద్, అబ్దుల్ వహీద్, అబ్దుల్ రషీద్‌లు మదీనాకు వెళ్లినవారిలో ఉన్నారు. వీరంతా రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో వెళుతున్నారని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ అఫ్జల్ బియబానీ ఖుస్రోపాషా 'సాక్షి'తో మాట్లాడుతూ చెప్పారు. ప్రభుత్వ ఖర్చులతో బాధిత కుటుంబాలు మదీనాకు వెళుతున్నాయని, సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని పబ్లిక్ గార్డెన్స్‌లోని రాయల్ మసీదులో ప్రత్యేక దువా చేశామని చెప్పారు.

**నేడు, లేదా రేపు అంత్యక్రియలు**

బస్సులో సజీవ దహనమైన వారి అంత్య క్రియలు బుధ లేదా గురువారాల్లో జరిగే అవకాశముంది. ఈ మేరకు సౌదీ ప్రభుత్వం ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి సమాచారం ఇచ్చింది. డీఎన్ఏ పరీక్షల అనంతరం ఆయా కుటుంబాలకు మృతదేహాలను అప్పగిస్తారు. వారి సమక్షంలోనే ఖననం చేసేందుకు అక్కడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అక్కడే ఖననం: హజ్, ఉమ్రా యాత్ర సమయంలో యాత్రికులు విమానం లేదా రైలు, రోడ్డు ప్రమాదంలో ఒకవేళ మరణిస్తే.. మృతదేహాలను సౌదీ అరేబియాలోనే ఖననం చేయడానికి వారు, వారి కుటుంబ సభ్యులు అంగీకరించినట్టు యాత్రకు వెళ్లే ముందు దరఖాస్తు ఫారమ్‌లో స్పష్టంగా పేర్కొంటారు.



ఒకవేళ ప్రమాదం జరిగిన తర్వాత వారి కుటుంబ సభ్యులు తమ వారి మృతదేహాలు అప్పగించాలని అభ్యంతరం తెలిపినా, యాత్రికులు ముందే అనుమతి ఇచ్చినందున మృతదేహాలను వెనక్కి పంపించడం చట్టపరంగా సాధ్యం కాదని కేంద్ర హజ్ కమిటీ అధికారులు చెబుతున్నారు. మక్కా, మదీనా వంటి తీర్థయాత్రలకు వెళ్లే ముందు యాత్రికులు నింపే అధికారిక ఫారంలోనే ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొంటారు.

ఒకవేళ యాత్ర సమయంలో యాత్రికుడు మరణిస్తే.. మృతదేహాన్ని సౌదీ అరేబియాలోనే ఖననం చేయడానికి అంగీకరిస్తూ ఆ ఫారంలో వారు సంతకం చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను భారత్‌కు తీసుకురావడం చట్టపరంగా సాధ్యం కాకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**నష్టపరిహారంపై నిబంధన**

సౌదీ హజ్ చట్టం ప్రకారం.. హజ్, ఉమ్రా మతపరమైన యాత్రలు కాబట్టి వాటికి.. ప్రభుత్వపరంగా ఎలాంటి బీమా ఆధారిత సౌకర్యాలు ఉండవు. హజ్ యాత్ర సమయంలో ఎవరైనా మరణిస్తే.. వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం చెల్లించదు.

హజ్ యాత్రికులు భారత్‌లో ప్రైవేట్ బీమా తీసుకొని ఉంటే.. వారి పాలసీ ప్రకారం ఆర్థిక సహాయం పొందడానికి అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రక్రియను సౌదీ అరేబియా ప్రభుత్వం కాకుండా, సంబంధిత యాత్రికుడి దేశం, వారి బీమా సంస్థ ద్వారా మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది.

**కాలిపోయిన ముద్దలు చూసి ఏం చేస్తారు**

అవమానకర వ్యాఖ్యలు చేసిన ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అభ్యంతరం తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు..హజ్ హౌస్‌లో వాగ్వాదం..తక్షణమే డిప్యుటేషన్ రద్దు.. తిరిగి మాతృ సంస్థకు మహమ్మద్ షఫియుల్లా

సాక్షి, హైదరాబాద్: ఉమ్రా యాత్రలో మృతి చెందిన వారిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన మహమ్మద్ షఫియుల్లాపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఏకంగా డిప్యుటేషన్ రద్దు చేస్తూ సొంత శాఖకు వెనక్కి పంపించింది. ఉమ్రా యాత్రకు వెళ్లి బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి అంత్యక్రియలు మక్కాలో ఇస్లాం సంప్రదాయం ప్రకారం నిర్వహించేందుకు ఒక్కో బాధిత కుటుంబం నుంచి ఇద్దరు చొప్పున బంధువులను అక్కడకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే.

అయితే బాధిత కుటుంబాలు మంగళవారం హైదరాబాద్ హజ్ హౌస్‌కు రాగా, వారితో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్, హజ్ కమిటీ ఇన్‌చార్జ్ ఈఓ మహమ్మద్ షఫియుల్లా మృతులను అవమానించే విధంగా వాఖ్యలు చేశారు. 'బస్సు ప్రమాదంలో మొత్తం కాలిపోయారు... అక్కడకు వెళ్లి కాలిపోయిన ముద్దలు చూసి ఏం చేస్తారు'అంటూ నోరుపారేసుకున్నారు. దీంతో బాధిత కుటుంబాల సభ్యులు ఆయన వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రమాదంలో మీ కుటుంబ సభ్యులుంటే ఇలాగే వ్యాఖ్యలు చేస్తారా? వారి అంత్యక్రియలకు హాజరుకారా? అంటూ విరుచుకుపడ్డారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావారణం నెలకొంది. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, సత్వరమే సర్కార్ చర్యలకు ఉప్రకమించింది. ఆయన్ను ఉర్దూ అకాడమీ డైరెక్టర్, హజ్ కమిటీ ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవుల నుంచి తప్పించి డిప్యుటేషన్ రద్దు చేస్తూ మాతృ సంస్థ టీజీ జెన్‌కోకు పంపిస్తూ రాష్ట్ర ప్రభుత్వ (మైనారిటీ) కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వక్ఫ్ సర్వే కమిషనర్ అసదుల్లాకు బాధ్యతలు అప్పగించారు.

## ఆ నలుగురి మౌఖిక వాదనలు విననున్న స్పీకర్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలతోపాటు వారిపై పిటిషన్లు దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కూడా న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అయితే విచారణ చివరి అంకానికి చేరడంతో చివరగా ఇరుపక్షాల తరఫున న్యాయవాదులు స్పీకర్ ట్రిబ్యునల్ ఎదుట మౌఖిక వాదనలు వినిపించనున్నారు. ఈ వాదనలు ముగిసిన తర్వాత స్పీకర్ తన వద్ద దాఖలైన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం ప్రకటించే అవకాశముంది.

**స్పీకర్ నిర్ణయమే తరువాయి**

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గతంలో స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పీకర్ చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ఈ ఏడాది అక్టోబర్ 31లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో ఎనిమిది మందిని స్పీకర్ సారథ్యంలోని ట్రిబ్యునల్ రెండు విడతలుగా విచారణ జరిపింది. తొలి విడతలో ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని స్పీకర్ ట్రిబ్యునల్ విచారించింది. రెండో విడతలో తెల్లం వెంకట్రావు, సంజయ్‌కుమార్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ కూడా విచారణకు హాజరయ్యారు. కాగా ఈ నెల 20న రెండో విడత విచారణకు హాజరైన నలుగురు ఎమ్మెల్యేల మౌఖిక వాదనలు కూడా పూర్తి కానున్నాయి. అనర్హత పిటిషన్ల విషయంలో స్పీకర్‌పై సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యల నేపథ్యంలో విచారణకు హాజరైన ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై వారం రోజుల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు స్పీకర్ నోటీసులకు స్పందించని ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేసే అవకాశముందని సమాచారం. అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం వెలువడక మునుపే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేయొచ్చని ప్రచారం జరుగుతోంది.

## నెలాఖరులోగా షెడ్యూల్!

-మొదటిపేజీ తరువాయి

పక్షంలో, వచ్చే నెల 25 తేదీ కల్లా మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తికి సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ద్వారా 50 శాతం రిజర్వేషన్లపై నివేదిక తయారుచేసి సర్కార్‌కు అందజేయాల్సి ఉంది. ఇందుకు రెండు,మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం దానిని పరిశీలించి గ్రీన్‌సిగ్నల్ ఇస్తుంది. ఆ తర్వాత 25న జరగనున్న మంత్రివర్గ భేటీలో దీనికి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఆ తర్వాత డెడికేటెడ్ కమిషన్ నిర్ధారించిన రిజర్వేషన్ల ఫార్ములా (ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల శాతం)కు అనుగుణంగా, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 31 జిల్లాల్లో పంచాయతీలు, వార్డు స్థానాల రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుంది. అలాగే ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై స్పష్టతనిస్తూ ఎస్ఈసీకి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాత వెంటనే ఎస్ఈసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

**రెండేళ్ల ఉత్సవాలకు ఆటంకం!**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7వ తేదీ నాటికి రెండేళ్లు పూర్తవుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో వచ్చే నెల 1%-%9 తేదీల మధ్య ప్రజాపాలనా వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. కాగా ఈ నెలాఖరులోగానే ఎస్ఈసీ షెడ్యూల్‌ను విడుదల చేసిన పక్షంలో అన్ని గ్రామీణ జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుంది. దీంతో వారోత్సవాల పేరిట జిల్లాల్లో అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించే వీలుండదు. అదే జరిగితే వచ్చేనెల 9వ తేదీ తర్వాతే షెడ్యూల్ ఇచ్చే అవకాశాలున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ నెలాఖరు లేదా జనవరి మొదటివారం వరకు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ కొనసాగవచ్చునని అధికారులు చెబుతున్నారు. అలా కాకుండా వచ్చే నెల 8, 9 తేదీల్లో ఎన్నికల కోడ్ అమల్లో లేని హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలను నిర్వహిస్తే అసలు ఏ సమస్య ఉండదనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. మరోవైపు అధికారికంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ పక్షాన రెండేళ్ల ఉత్సవాలను నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవనే అభిప్రాయమూ వినిపిస్తోంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులపై జరగనందున ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం లేదని అంటున్నారు. గత 21 నెలలుగా కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన దాదాపు రూ.4 వేల కోట్లు నిలిచిపోయినందున సత్వరమే పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అందువల్ల మరింత ఆలస్యం చేయకుండా డిసెంబర్ చివర్లోగా అంతగా కాకపోతే జనవరి మొదటి వారంలోగా మొత్తం ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని కృత నిశ్చయంతో సర్కార్ ఉన్నట్టుగా తెలుస్తోంది.

## అభివృద్ధికి సహకరించండి

-మొదటిపేజీ తరువాయి



విద్యుత్తు బస్సులను హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తున్నామన్నారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందించాలని భావిస్తున్నామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధితోపాటు భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నామని, రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తమ పోటీ.. దేశంలోని ఇతర రాష్ట్రాల నగరాలతో కాదని, సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడుతున్నామని అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమన్నారు. నగరాలు వికసిత్ భారత్‌కు అద్దాల వంటివని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అన్నారు. సమష్టిగా ముందుకు సాగేందుకు ఈ తరహా సమావేశాలు దోహదపడతాయని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్-అర్బన్ కింద చేపట్టిన డంప్‌సైట్ రెమెడియేషన్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ (డీఆర్ఏపీ), లెగసీ వేస్ట్ డంప్‌సైట్ల స్థితిగతులపై కేంద్ర మంత్రి ఆరా తీశారు. వంద శాతం ఫలితాలు సాధించేందుకు వీలుగా ఈ స్థలాలను దత్తత తీసుకునేందుకు మంత్రులు ముందుకు రావాలన్నారు. డీఆర్ఏపీ కింద 214 ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం సాయంత్ర 5 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధికి కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, నిధుల విడుదల, రాష్ట్ర ప్రభుత్వాల మ్యాచింగ్ గ్రాంట్ తదితర అంశాలపై చర్చించారు. అమృత్ పథకం కింద మంచి నీటి సరఫరా మెరుగుపరచడం, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగ ప్రణాళికలు, వర్షపునీటి నిల్వ, జల వనరుల పునరుజ్జీవంపై చర్చించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన- అర్బన్ కింద చేపట్టిన గృహ నిర్మాణ పురోగతిపైనా సమీక్షించారు. తొలి విడత చర్చల్లోహైదరాబాద్ పట్టణ ప్రాథమ్యాలను ప్రదర్శిస్తూ తెలంగాణ రైజింగ్-2047 విజన్‌పై చర్చించినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. రెండో విడత చర్చల్లో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కేంద్ర పథకాలు, వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పురపాలకశాఖ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం ఖూనీ

న్యూఢిల్లీ

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షా లను నాశనం చేసేందుకు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ముసుగులో ఎన్నికల కమిషన్(ఈసీ) కుట్ర పన్నిందని కాంగ్రెస్ ఆరోపించింది. దీనికి నిరసనగా డిసెంబర్ మొదటివారంలో ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో భారీ ర్యాలీ చేపడతామని ప్రకటించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలవుతున్న సమయంలో ఈసీ వైఖరి తీవ్ర నిరుత్సాహం కలిగించిందని పేర్కొంది. లక్షిత ఓట్లను తొలగించే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియ సాగిందని ఆరోపించింది. కేంద్రంలోని బీజేపీ ఛత్రం కింద పనిచేయడం లేదని ఈసీ తక్షణమే నిరూపించుకోవాలని డిమాండ్ చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ%–%కాంగ్రెస్ సారథ్యంలోని మహాగఠ్‌బంధన్ అనూహ్యంగా ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమావేశమైంది.

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సారథ్యంలో మంగళవారంజరిగిన ఈ భేటీలో రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఎస్ఐఆర్ జరిగే 12 రాష్ట్రాల అధ్యక్షులు, శాసనసభా పక్షాల నేతలు, పార్టీ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల కార్యదర్శులు



పాల్గొన్నారు. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్ష పార్టీలను నాశనం చేసేందుకు ఈసీ ప్రయత్నించడం, దేశ చరిత్రలో ఇదే మొదటిసారని పేర్కొన్నారు. 'మేం జనంలోకి వెళతాం. డిసెంబర్ మొదటి వారంలో రాంలీలా మైదాన్‌లో లక్షలాది మంది ప్రజలతో భారీ ర్యాలీ చేపడతాం. ఈసీ బండారాన్ని బట్టబయలు చేస్తాం'అని వేణుగోపాల్ తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ..ఎస్ఐఆర్ ప్రక్రియ సమగ్రతపై అనుమానాలు వ్యక్తం చేశారు. నిష్పాక్షికంగా ఓటరు జాబితాను రూపొందించాల్సిన ఈసీ..రాజకీయ పక్షాలపై పక్షపాతంతో వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. అసలైన ఓటర్లను తొలగించేందుకే ఈ ప్రక్రియను ఈసీ హడావుడిగా చేపడుతోందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై రాజకీయంగా, సంస్థాగతంగా, న్యాయపరంగా కాంగ్రెస్ పోరాడుతుందని చెప్పారు.

**ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడుతాం**

ఎన్నికల ప్రక్రియ సమగ్రతను పరిరక్షించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని ఖర్గే ఎక్స్‌లో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల్లో ఇప్పటికే విశ్వాసం తగ్గిపోగా, ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో ఈసీ వైఖరి మరింత నిరుత్సాహపూరితంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల పక్షాన, రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నట్లు, ఏ రాజకీయ పార్టీకి లోబడి పనిచేయడం లేదని తక్షణం ఈసీ నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్..

హైదరాబాద్/ కొత్తగూడెం





విప్లవ శిఖరం నేలకొరిగింది. మావోయిస్టు పార్టీకి మాస్టర్‌మైండ్‌గా పేరున్న మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. గెరిల్లా పోరాటాల్లో ఆరితేరి, పార్టీకి జవసత్వాలు ఇస్తూ వచ్చిన మద్వి హిడ్మాతో పాటు ఆయన భార్య, నలుగురు దళ సభ్యులు కూడా గ్రేహౌండ్స్ తూటాలకు ఒరిగిపోయారు. అయితే ఇది కోవర్ట్ ఆపరేషన్ అని, దొరికిన వారిని పట్టుకొని కాల్చి చంపారని పౌర హక్కుల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

మావోయిస్టు పార్టీ కీలక నేత, పీపుల్స్ గెరిల్లా సుప్రీం లీడర్, ఎర్రదళం సేనాధిపతి మద్వి హిడ్మా అలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. అతనితోపాటు భార్య రాజే పోలీసుల తూటాలకు నేలకొరిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారిన సేనాధిపతి హిడ్మాపై డేగ కన్నేసి, అనేక కోవర్టు ఆపరేషన్లు జరిపిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని మారెడుమిల్లి అడవుల్లో అతని ప్రస్థానానికి తెరపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారెడుమిల్లి మండలం టైగర్ జోన్ ప్రాంతంలోని నల్లూరు జలపాతం వద్ద పోలీసులు మంగళవారం జరిపిన కాల్పుల్లో హిడ్మాతోపాటు ఆయన భార్య రాజే(డీవీసీఎం), లక్మల్ అలియాస్ చైతు, మల్లా అలియాస్ మల్లులు, కమ్లూ అలియాస్ కామ్లేశ్ మృతిచెందారు. దీంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ పడినైట్లైంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ కేంద్రంగా ఉన్న తమ స్థావరాలను మరో రాష్ట్రానికి మార్చే ప్రయత్నంలోనే ఈ కౌంటర్ జరిగినట్లు భావిస్తున్నారు. అంతేకాదు ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశాల్లో ఉన్న ఆనవాళ్లు సైతం అనుమానాస్పదంగానే ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

**హిడ్మా తలపై రూ.కోటి రివార్డు..**

గెరిల్లా పోరాటాల్లో మాస్టర్‌మైండ్‌గా పేరున్న మద్వి హిడ్మా (51) తలపై సుమారు కోటి రూపాయల రివార్డు ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. అతని భార్య రాజే తలపై కూడా సుమారు రూ.50 లక్షల రివార్డు ఉన్నది. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల మధ్య ఎదురు కాల్పులు జరిగినట్లు ఏపీ డీజీపీ హరీశ్‌గుప్తా మీడియాకు తెలిపారు. అతనితోపాటు ఉన్న మిగిలిన మావోయిస్టు కోసం కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోల కదిలికలపై సమాచారం ఉండటం వల్లనే టార్గెట్‌ను రీచ్ అయ్యామని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 2 ఏకే 47 రైఫిల్స్, ఒక పిస్టల్, ఒక రివాల్వర్, ఒక సింగిల్ బోర్ వెపన్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ఏకే 47కి సంబంధించిన 28 రౌండ్ల బుల్లెట్లు, పిస్టల్‌కు చెందిన 5 రౌండ్ల బుల్లెట్లు, ఎలక్ట్రికల్ డిటోనేటర్లు, నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు, ఫ్యూజ్ వైర్లు, ఏడు కిట్‌బ్యాగ్‌లు ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**గణపతి వైదొలిగిన తర్వాత..**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి వైదొలిగిన తరువాత ఆ బాధ్యతలను కేంద్ర కమిటీలో అగ్రస్థానంలో ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు భర్తీ చేశారు. అప్పటినుంచి మావోయిస్టు పార్టీలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతోపాటు, ఆ పార్టీపై కేంద్రం సైతం దశల వారీగా రూపుమార్చే 'ఆపరేషన్స్'లో అణచివేత మొదలుపెట్టింది. దీంతో ఇరువర్గాల మధ్య నెలకొన్న పోరు కొన్ని రోజులకే ఓ యుద్ధాన్ని తలపించింది. దీంతో కేంద్ర హోంశాఖ మంత్రిగా అమిత్ షా బాధ్యతలు చేపట్టాక మావోయిస్టు పార్టీపై నేరుగా యుద్ధం ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఆ పార్టీపై వేలాది సైన్యంతో దాడులు జరిపి, ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం కేంద్రంగా ఉన్న మావోయిస్టు పార్టీ మూలాలను తుడిచిపెట్టారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో వేలమంది సైన్యంతో జరిపిన ఆపరేషన్ 'కగార్' విజయకేతనం ఎగురవేసింది.

**నంబాల మృతి తర్వాత ఛిన్నాభిన్నం..**

ఈ ఏడాది మే నెలలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ సుప్రీమ్ లీడర్ బసవరాజు సహా 38మంది మావోయిస్టులు నేలకొరిగిన విషయం తెలిసిందే. కేశవరావు మృతి తరువాత మావోయిస్టు పార్టీలో భిన్నస్వరాలు వినిపించాయి. పార్టీ మొత్తం వర్గాలుగా ఏర్పడి చీలికలు మొదలయ్యాయి. బసవరాజు ఎన్‌కౌంటర్ తరువాత ఆ పార్టీలో ఆధిపత్య పోరు కేంద్రంతో 'సంధి'కి దారి తీసినట్లు తెలుస్తోంది. స్వల్ప విరామం తరువాత ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జి బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి మావోయిస్టు పార్టీలో మరో వర్గంగా ఏర్పడిన కొందరు నాయకుల నుంచి 'యుద్ధం వద్దు.. రాజీ ముద్దు' అన్న స్వరాలతో వరుస లొంగుబాట్లు మొదలయ్యాయి. దేవ్ జితోపాటు మద్వి హిడ్మాకి సైతం పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. అనంతరం కొంతకాలానికి ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్న మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ మొదలుకొని కేంద్ర కమిటీ సభ్యులుగా ఉన్న పుల్లూరి ప్రసాద్ అలియాస్ చంద్రన్న, మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి అలియాస్ సోను, అశన్న అలియాస్ సతీష్ ఇలా వరుసగా తమ అనుచరులతో కలిసి లొంగిపోయారు. దీంతో మావోయిస్టు పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగిలాయి.

**గెరిల్లా దాడుల్లో కీలక పాత్ర**

మావోయిస్టు పార్టీకి వెన్నెముకగా ఉంటూ, ప్రభుత్వాలకు సవాల్‌గా నిలిచిన అజ్ఞాత నేత హిడ్మా శకం ముగిసింది. ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన హిడ్మా చిన్న వయసులోనే మావోయిస్టు పార్టీ బాలల సంఘంలో చేరాడు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పువర్తి గ్రామంలో 1981లో జన్మించిన మద్వి హిడ్మా అత్యంత చిన్న వయసులోనే కేంద్ర కమిటీ స్థాయికి చేరిన నేతగా పేరొందాడు. 1990ల చివరలో సంస్థలో గ్రౌండ్ లెవల్ ఆర్గనైజర్‌గా చేరిన హిడ్మా, గత రెండు దశాబ్దాలుగా అనేక దాడులకు ప్రధాన సూత్రధారి అయ్యాడు. ఆ పార్టీ సాయుధ దళాలుగా ఉన్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) 1వ బెటాలియన్‌కి ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారాడు. దండకారణ్యాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలను కొనగించడంలో హిడ్మా వ్యూహకర్త. 2007లో ఉర్పల్‌మెట్ట సీఆర్‌పీఎఫ్ దళాలపై జరిపిన దాడిలో హిడ్మా కీలక భూమిక పోషించడంతో అక్కడి నుంచి మావోయిస్టు పార్టీలో బలమైన క్యాడర్‌గా ఎదుగుదల మొదలైంది. 2010లో సుక్మా జిల్లాలో జరిగిన మావోయిస్టు దాడిలో సుమారు 76 మంది జవాన్లు నేలకొరిగిన ఘటనలో హిడ్మా కీలకపాత్ర పోషించాడు. అక్కడి నుంచి ఆ పార్టీలో హిడ్మా తిరుగులేని శక్తిగా ఎదుగుతూ అనతి కాలంలోనే కేంద్ర కమిటీలో సభ్యుడిగా స్థానాన్ని దక్కించుకున్నాడు. 2016లో హిడ్మా అరెస్ట్ అయ్యి తర్వాత విడుదలయ్యాడు. అప్పటికి అతను కిందిస్థాయి సభ్యుడిగా ఉండడంతో ప్రభుత్వాలు అతడిపై పెద్దగా దృష్టి సారించలేదు. 2017లో హిడ్మా మాస్టర్ ప్లాన్‌లో చిక్కుకుని 24మంది జవాన్లు చనిపోయారు. 2021లో సుక్మా–బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో భద్రతా దళాలపై జరిపిన మెరుపుదాడిలో 22 మంది సిబ్బంది మృతిచెందగా, 31 మంది గాయపడ్డారు. ఇలా ఎంతోమంది భద్రతా సిబ్బందికి ప్రాణనష్టం కలిగించడంతోపాటు, ఉద్యమద్రోహులుగా ముద్రలు వేసి, ఇన్ఫార్మర్ వ్యవస్థను హిడ్మా అనుచరవర్గం తుడిచిపెట్టుకుంటూ వచ్చింది. భద్రతా దళాలకు చిక్కినట్లే చిక్కి హిడ్మా పలుమార్లు తప్పించుకున్నాడు.

**లొంగిపోయేందుకు వచ్చిన హిడ్మా కాల్చివేత?**

**కేంద్రం ఆదేశాలతోనే ఎన్‌కౌంటర్?**

లొంగిపోయేందుకు వచ్చిన హిడ్మాను పథకం ప్రకారం కాల్చివేశారా? కోవర్టు ఆపరేషన్ విఫలమవడంతోనే అతన్ని మట్టుబెట్టారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగింది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటర్ అని పౌర సంఘాలు ఆరోపిస్తున్నాయి. కేంద్రం 2026 మార్చి లోపు భారతదేశంలో మావోయిస్టుల ఉనికి లేకుండా చేస్తామని ప్రకటించింది. కేంద్రానికి కొరకరాని కొయ్యగా మారిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, పీపుల్స్ గెరిల్లా టాప్ కమాండర్ మద్వి హిడ్మాను 2025 నవంబర్ 30లోపు అరెస్టు లేదా ఎన్‌కౌంటర్ చేయాలని కేంద్రం భద్రతా బలగాలను ఆదేశించినట్టు సమాచారం. ఈ క్రమంలో భద్రతా బలగాల కూంబింగ్ తీవ్రతరం కావడంతో అటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ పోలీసుల్లో ఎవ్వరికి చిక్కినా తనను ఎన్‌కౌంటర్ చేస్తారనే ఆలోచనతో హిడ్మా ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోవాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఏపీ మీదుగా తమిళనాడుకు వెళ్లి అక్కడ తలదాచుకోవాలన్న మరో ఆలోచన కూడా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలోనే ఆయన ఏపీ బోర్డర్‌కు వచ్చారని అంటున్నారు.

## అది ఆత్మాహుతి దాడే!

న్యూఢిల్లీ

కారుబాంబు పేలుడు ప్రమాదవశాత్తు జరగలేదని డాక్టర్ ఉమర్ నబీ చారిత్రక ఎర్రకోట సమీపంలో అమాయకులపై జరిపిన ఉద్దేశపూర్వక ఆత్మాహుతి దాడి అని ఎట్టకేలకు నిర్ధారణ అయింది. వైద్యుల ముసుగులో ఉన్న తోటి ఉగ్రవాదుల అరెస్ట్‌లతో తాను కూడా పట్టుబడతానన్న భయంతో పారిపోతుండగా పేలుడుపదార్థం పేలిపోయిందన్న వాదనల్లో వాస్తవంలేదని రూఢీ అయింది. తాను ఆత్మాహుతికి తెగించబోతున్నట్లు డాక్టర్ నబీ స్వయంగా చెప్పిన సెల్ఫీ వీడియో ఒకటి మంగళవారం బయటికొచ్చింది. దీంతో ఢిల్లీ ఘటన ముమ్మాటికీ ఉగ్రవాది ఆత్మాహుతి దాడి అని జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ప్రకటించింది. తనది ఆత్మహత్య కాదని, బలిదాన ఆపరేషన్ అని ఉమర్ తన ఉగ్రదుశ్చర్యను సమర్థించుకోవడం ఆ వీడియోలో కనిపించింది. సంబంధిత వీడియో ఉన్న స్మార్ట్‌ఫోన్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఎట్టకేలకు సంపాదించారు. ఉమర్ నబీ సోదరుడు జహూర్ ఇలాహీని విచారించగా ఈ మొబైల్ సంగతి వెల్లడించాడు. తన గురించి వినకూడదని వార్త ఏదైనా విన్న వెంటనే ఈ ఫోన్‌ను నీటిలో పడేసెయ్ అని ఉమర్ సూచించాడని ఇలాహీ పోలీసులకు వెల్లడించాడు. పాక్షికంగా ధ్వంసమైన ఫోన్ నుంచి ఫోరెన్సిక్ నిపుణులు డేటాను వెలికితీయగా అందులో ఈ సెల్ఫీ వీడియో దొరికింది. శ్రీనగర్ సీనియర్ ఎస్పీ సుందర్ చక్రవర్తి సారథ్యంలోని బృందం ఇలాహీని తమదైన రీతిలో ప్రశ్నించడంతో ఫోన్ సంగతి తెల్సింది. ఉమర్ అక్టోబర్ 26 నుంచి నాలుగురోజులపాటు సొంతూరిలో గడిపినప్పుడు ఈ ఫోన్‌ను సోదరునికి ఇచ్చి వెళ్లాడు. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐఎస్ఐఎస్), అల్‌ఖైదా ఉగ్రసంస్థలు గతంలో జరిపిన ఆత్మాహుతి దాడులకు సంబంధించిన వీడియోలను ఉమర్ విపరీతంగా చూసేవాడని ఫోన్‌డేటా విశ్లేషణతో తేలింది. ఆత్మాహుతి దాడులకు సంబంధించిన సైతం ఉమర్ గతంలో ఎన్నో సెల్ఫీ వీడియోలు తీసినట్లు వెల్లడైంది. ఆత్మాహుతి దాడులు అనేవి ఇస్లాంలో ఎన్నో ప్రశంసలను అందుకున్నాయని ఉమర్ భావించవాడు. ఈ వీడియోలు ఈ ఏడాది ఏప్రిల్‌లో రికార్డ్‌చేసినట్లు తెలుస్తోంది.

**ఉమర్ ఇంట్లో ల్యాబ్**

ఫరీదాబాద్ సమీపంలో ఉమర్ నివసించిన ఇంట్లో ఒక లేబొరేటరీని దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. పేలుడు పదార్థాలను అతిచిన్న మొత్తాల్లో పేల్చి వాటి తీవ్రతను అంచనావేయడానికి ఈ ల్యాబ్‌ను ఉమర్ ఉపయోగించేవాడు. టెలిగ్రామ్ యాప్ ద్వారా సత్సంబంధాలు నెరుపుతున్న పాకిస్తాన్ హ్యాండ్లర్ ద్వారా నేర్చుకున్న బాంబు తయారీ కిటుకులను ఉమర్ ఈ ల్యాబ్‌లోనే పరీక్షించేవాడని తెలుస్తోంది. ఎర్రకోట వద్ద పేల్చిన బాంబును ఇదే ల్యాబ్‌లో ఉమర్ తయారుచేసినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రసాయనాలను పరీక్షించడం మొదలు ట్రిగ్గర్ మెకానిజంపై పట్టుసాధించేదాకా అన్నీ ఈ ల్యాబ్‌లోనే ఉమర్ నేర్చుకున్నట్లు తెలుస్తోంది. హ్యాండ్లర్లు ఫైసల్, హాషీమ్, ఉకాసాలతో డాక్టర్ ఉమర్, డాక్టర్ ముజామిల్, డాక్టర్ ఆదిల్ రాథార్‌లు టెలిగ్రామ్ యాప్‌లో దాడి ప్రణాళికపై చర్చించేవారు.

**ఉమర్ ఉగ్రావేశ వీడియో..**

ఉమర్ ఉగ్రోన్మాదంతో చేసిన సెల్ఫీ వీడియోలో తన సూసైడ్ అమరత్వానికి సంబంధించినదని, ఇది సమర్థనీయమంటూ తన హేయమైన చర్యను సమర్థించుకునే ప్రయత్నంచేశాడు. అయితే తన సిద్ధాంతంపై తనకే స్పష్టమైన అవగాహన లేకపోవడంతో తడబడుతూ మాట్లాడటం ఆ వీడియోలో కనిపించింది. ఉగ్రావేశంతో దాదాపు రెండు నిమిషాలపాటు ఉమర్ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. ఎలాంటి స్పష్టమైన ముగింపు లేకుండానే రికార్డింగ్‌ను అర్ధంతరంగా ఆపేసినట్లు కన్పిస్తోంది. " ఆత్మాహుతి బాంబు దాడులను కేవలం సూసైడ్ అనే కోణంలో చూడకూడదు. అవి అమరత్వానికి బలమైన తార్కాణాలు. నాది బలిదాన ఆపరేషన్. బలిదాన ఆపరేషన్లను వీరమరణాలుగా భావించాలి. ఇలాంటి చర్యలకు పాల్పడటం ఆమోదనీయమే. జిహాద్ పవిత్ర యుద్ధంలో ఇవి అత్యున్నతమైనవి. అందరూ అనుకుంటున్నట్లు సూసైడ్ బాంబింగ్ అనేది తప్పుడు చర్య కాదు. ఇస్లాంలోనూ సూసైడ్ ప్రస్తావన ఉంది. అయితే సూసైడ్‌పై ఇస్లాంలోనూ ఎన్నో భిన్నా భిప్రాయాలు, అభిప్రాయ భేదాలు ఉన్నాయి. అయితే ఎవరైనా వ్యక్తి ఏదో ఒక రోజు తప్పకుండా మరణించాల్సిందే ఇది తథ్యం అనే నిర్ధారణకు వచ్చినప్పుడు దానికి వ్యతిరేకంగా వెళ్లాలని బలంగా నమ్ముతాడు. తనకు నచ్చినప్పుడే తనవు చాలిస్తానని ఆశిస్తాడు. అయితే ఎప్పుడు, ఎక్కడ ఎలా చనిపోతామో ఎవరికీ తెలీదు. విధిరాత ఎలా రాసిపెట్టి ఉంటే అలాగే జరుగుతుంది. చావుకు ఎప్పుడూ భయపడకూడదు. ఇస్లాంలో ఆత్మహత్య అనేది పాపం అని నాక్కూడా తెలుసు. కానీ వీరమరణం, బలిదానం, అమరత్వం కోణంలో చూస్తే ఆత్మాహుతి బాంబింగ్ అనేది ఏ రకంగానూ తప్పుకాదు" అని వీడియోలో ఉమర్ వ్యాఖ్యానించాడు. ప్రస్తుతం ఈ వీడియోలో సామాజికమాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

**అల్‌ఫలాహ్ గ్రూప్ ఛైర్మన్ అరెస్ట్**

న్యూఢిల్లీ: ఉగ్రవాదులకు ఆర్థిక సాయం ఆరోపణలపై నమోదైన మనీ లాండరింగ్ కేసులో అల్–ఫలాహ్ గ్రూప్ చైర్మన్ జావేద్ అహ్మద్ సిద్ధిఖీని ఈడీ అధికారులు మంగళవారం అరెస్ట్‌చేశారు. తర్వాత ఆయనను రిమాండ్ కోసం సంబంధిత కోర్టులో హాజరుపరిచారు. అంతకుముందు ఢిల్లీ%–%ఎన్‌సీఆర్ పరిధిలో అల్%–%ఫలాహ్ వర్సిటీకి సంబంధించిన ప్రాంగణాల్లో మంగళవారం ఈడీ ముమ్మర తనిఖీలుచేసింది. వర్సిటీ ప్రమోటర్లు, ట్రస్టీల ఇళ్లలో సోదాలు చేసింది. ఉదయం 5.15 గంటలకే 25 ప్రాంతాల్లో సోదాలు చేసి రూ.48 లక్షల నగదును స్వాధీనంచేసుకున్నారు. వర్సిటీకి నిధులు, డొల్ల కంపెనీల నుంచి పెట్టుబడులు, విరాళాల కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఈడీ అధికారి ఒకరు తెలిపారు. అల్‌ఫలాహ్ గ్రూప్‌తో సంబంధమున్న 9 డొల్ల కంపెనీలు ఒకే అడ్రస్‌తో నమోదయ్యాయని ఈడీ పేర్కొంది. వర్సిటీ, ట్రస్ట్‌కు సంబంధించిన కొన్ని కీలక పత్రాల్లో డైరెక్టర్లు/ఉన్నతాధికారుల సంతకాలు లేవని, సిబ్బంది వేతనాల ఈపీఎఫ్ఓ/ఈఎస్ఐ వంటి వివరాలు అప్‌డేట్ చేయట్లేదని, కేవైసీలు పూర్తిగా లేవని ఈడీ దర్యాప్తులో తేలింది. ఉమర్‌తో పాటు సహకుట్రదారుగా ఉన్న జసీర్ బిలాల్ వానీని మంగళవారం ఢిల్లీలోని ప్రధాన జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి అంజూ బజాజ్ ఛంద్నా ఎదుట ఎన్ఐఏ ప్రవేశపెట్టింది. మరింత లోతుగా ప్రశ్నించేందుకు బిలాల్‌ను తమకు 10 రోజులపాటు అప్పగించాలని కోర్టును ఎన్ఐఏ కోరగా అందుకు న్యాయమూర్తి అంగీకరించారు.

## హెచ్-1బీపై భారతీయ కంపెనీల అనాసక్తి

న్యూఢిల్లీ

కొత్త ఉద్యోగ నియామకాల కోసం భారతీయ కంపెనీల నుంచి హెచ్–1బీ వీసా దరఖాస్తుల సంఖ్య 2025 ఆర్థిక సంవత్సరంలో పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే వీసా దరఖాస్తులు 37 శాతం తగ్గిపోయినట్లు అమెరికా ప్రభుత్వ డాటాను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. భారత్‌కు చెందిన కంపెనీల అమెరికన్ ఉద్యోగ నియామకాలు పెరగడం, టెక్నాలజీలో మార్పులు, అమెరికా వెలుపల ఉండి పనిచేసే అవకాశాలు తగ్గడం వంటివి కొత్త హెచ్–1బీ వీసాదారులకు డిమాండు తగ్గిపోవడానికి కారణాలుగా నిపుణులు తెలిపారు. గడచిన దశాబ్దకాలంతో పోలిస్తే భారత్‌కు చెందిన ఏడు దిగ్గజ కంపెనీల నుంచి హెచ్–1బీ వీసాదరఖాస్తులు 2025 ఆర్థిక సంవత్సరంలో 70 శాతం తగ్గింది. కొత్త ఉద్యోగ నియామకాల కోసం అమెజాన్ నుంచి అత్యధికంగా 4,644 హెచ్–1బీ దరఖాస్తులు ఆమోదం పొందగా మెటా ప్లాట్‌ఫామ్స్(1,555), మైక్రోసాఫ్ట్(1,394), గూగుల్(1,050) తర్వాతి స్థానాలలో ఉన్నట్లు యూఎస్‌సీఐఎస్ డాటాను విశ్లేషించిన నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ(ఎన్ఈఏపీ) పేర్కొంది. వరుసగా రెండవ సంవత్సరం 2024–25లో అమెరికాలో అత్యధిక సంఖ్యలో చదువుకుంటున్న అంతర్జాతీయ విద్యార్థులలో భారత్ అగ్రస్థానంలో ఉంది. అమెరికాలో మొత్తం 3,63,019 భారతీయ విద్యార్థులు ఉండగా, చైనాకు చెందిన విద్యార్థులు 2,65,919 మంది ఉన్నారు. స్టూడెంట్ వీసాలపై ఆంక్షలు విధించినప్పటికీ అమెరికాలోని భారతీయ విద్యార్థుల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోలిస్తే 10 శాతం పెరిగింది.

# బిజినెస్

## పెట్టుబడి లేకుండానే వ్యాపారం.. ‘డబ్ల్యూకామర్స్’ వెల్లడి




సరుకులు నిల్వ చేయాల్సిన అవసరం లేదు..అంతేకాదు పైసా పెట్టుబడి లేకుండానే వ్యాపారం చేయవచ్చునని డిజిటల్ కామర్స్ సేవల సంస్థ డబ్ల్యూకామర్స్ వెల్లడించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని చిరు వ్యాపారులు, వ్యక్తులు ఎవరైనా వ్యాపారం ప్రారంభించుకోవచ్చును. విక్రేతల పేరుతో కంపెనీ ఒక ఆన్‌లైన్ స్టోర్‌ను క్రియేట్ చేస్తున్నది. సోషల్ మీడియాలో ఈ ఆన్‌లైన్ స్టోర్‌కు సంబంధించి లింక్/క్యూఆర్‌కోడ్‌ను పోస్ట్ చేయడం లేదా బంధువులు, స్నేహితులకు షేర్ చేసిన చాలు. కంపెనీ ఆఫర్ చేసే ఉత్పత్తులను ఎవరు కొనుగోలు చేసినా..విక్రేతకు 20–40 శాతం వరకు లాభం రానున్నది. ఇలా బుకింగ్ చేసుకున్న వస్తువుల డెలివరీ బాధ్యతలను కంపెనీ తీసుకుంటుందని డబ్ల్యూకామర్స్ కో–ఫౌండర్, సీవోవో శ్రీధర్ శ్రీరామనేని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 22 వేలకు పైగా యాక్టివ్ ఆన్‌లైన్ స్టోర్స్ ఉన్నాయన్నారు. హెల్త్, వెల్‌నెస్, బ్యూటీ, పర్సనల్ కేర్, హోమ్ ఎసెన్షియల్ విభాగాలకు చెందిన 40కి పైగా బ్రాండ్ నుంచి 600కి పైగా ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు.

## జీఎస్‌టీ మినహాయింపు విభాగంలోకి జీవిత బీమాను చేర్చాలి




జీవిత బీమాను జీఎస్‌టీ మినహాయింపు విభాగంలోకి చేర్చాలని ఎల్‌ఐసీ మేనేజింగ్ డైరెక్టరు రత్నాకర్ పట్నాయక్ తెలిపారు. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను క్లెయిమ్ చేసుకునేందుకు జీవిత బీమా సంస్థలకు ఇది ఉపయోగపడు తుందని అన్నారు. జీవిత, ఆరోగ్య బీమాలపై జీఎస్‌టీని తొలగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పట్నాయక్ స్వాగతించారు. ‘పన్ను సున్నానే. అయితే అది జీఎస్‌టీ మినహాయింపా? మా చిన్న కోరిక ఏమిటంటే.. జీఎస్‌టీ మినహాయింపు విభాగంలోకి ఉంచాలి. అప్పుడే మేం కొంత ఐటీసీని క్లెయిమ్ చేసుకోగలం’ అని సీఐఐ సమావేశంలో మాట్లాడుతూ రత్నాకర్ అన్నారు. ఆగస్టులో జీవిత బీమా ప్రీమియంపై జీఎస్‌టీని సున్నాకి తగ్గించినప్పటికీ.. జీఎస్‌టీ మినహా విభాగం కిందకు తేలేదు. జీఎస్‌టీ మినహాయింపు విభాగంలోకి తెస్తే.. ఐటీసీని క్లెయిమ్ చేసుకోవడం ద్వారా నిర్వహణ వ్యయాలను ఆదా చేసుకునే ప్రయోనం ఎల్‌ఐసీ లాంటి కంపెనీలకు ఉంటుంది.

# అక్టోబర్‌లో 200 శాతం పెరిగిన బంగారం దిగుమతులు




ఈ ఏడాది దీపావళి సహా పండుగ సీజన్ బంగారం గిరాకీ ఎక్కువగా ఉండటం, అధిక ధరల కారణంగా అక్టోబర్ నెలలో పసిడి దిగుమతులు ఏకంగా 200 శాతం పెరిగాయని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతుండటంతో ధరలు అధికంగానే ఉన్నాయని, ఫలితంగా డిమాండ్ నెమ్మదించే అవకాశాలు ఉన్నట్టు ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. వెండి దిగుమతులు గణనీయంగానే పెరిగాయని, ఈ రెండు విలువైన లోహాల దిగుమతుల కారణంగా అక్టోబర్ నెలలో దేశ వాణిజ్య లోటు అత్యధికంగా 41.68 బిలియన్ డాలర్ల(రూ. 3.7 లక్షల కోట్ల)కు చేరింది. ఈ మేరకు సోమవారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల్లో పేర్కొంది.గత నెలలో దేశీయంగా బంగారం దిగుమతులు 14.72 బిలియన్ డాలర్లు(రూ. 1.30 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. 2024, అక్టోబర్‌లో ఇవి కేవలం రూ. 43.6 వేల కోట్ల దిగుమతులు మాత్రమే జరిగాయి. వెండి దిగుమతులు కూడా రూ. 3,810 కోట్ల నుంచి ఈ ఏడాది అక్టోబర్‌లో రూ. 24 వేల కోట్లకు పైగా పెరిగాయి. ఇక, మొత్తం దేశ ఎగుమతులకు సంబంధించి గత నెలలో 11.8 శాతం తగ్గి 34.38 బిలియన్ డాలర్ల(రూ. 3.04 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. అయితే, దిగు మతులు 16.63 శాతం పెరిగి 76.06 బిలియన్ డాలర్ల (రూ. 6.74 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. దీంతో వాణిజ్య లోటు 41.68 బిలియన్ డాలర్ల(రూ. 3.7 లక్షల కోట్ల)కు పెరిగింది. వాణిజ్య లోటు పెరగడానికి బంగారం, వెండి దిగుమతులు అధికంగా జరగడమ్నని అధికారులు పేర్కొన్నారు.

## నైపుణ్యం ఉన్న కార్మికుల కొరతే పెద్ద సమస్య అన్న మహీంద్రా



కృత్రిమ మేధ రాకతో వైట్ కాలర్ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే, దీనికంటే పెద్ద సంక్షోభం మన ముందు ఉందని, దాన్ని మనం గుర్తించడం లేదని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరతే అసలైన సమస్య అని ఆయన తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు. అమెరికా ఆటోమొబైల్ దిగ్గజం ‘ఫోర్డ్’ సీఈవో జిమ్ ఫార్లే ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. ఫోర్డ్‌లో ప్రస్తుతం 5,000 మెకానిక్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిలో చాలా వాటికి వార్షిక వేతనం రూ. కోటి కి పైగా ఉన్నప్పటికీ భర్తీ కావడం లేదని మహీంద్రా పేర్కొన్నారు. ఇది కేవలం ఫోర్డ్ కంపెనీకే పరిమితం కాదని, అమెరికా వ్యాప్తంగా ప్లంబింగ్, ఎలక్ట్రికల్, ట్రక్కింగ్ వంటి రంగాల్లో పది లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.దశాబ్దాలుగా మన సమాజం డిగ్రీలు, డెస్క్ ఉద్యోగాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, నైపుణ్యం ఆధారిత శ్రామిక శక్తిని విస్మరించిందని మహీంద్రా విశ్లేషించారు. నైపుణ్యం, అనుభవం, నేర్పు అవసరమైన ఈ పనులను ఏఐ భర్తీ చేయలేదని స్పష్టం చేశారు.ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రపంచాన్ని నిర్మించే, నడిపించే, మరమ్మతులు చేసే నైపుణ్యం ఉన్నవారే ‘ఏఐ యుగంలో’ అతిపెద్ద విజేతలుగా నిలుస్తారని ఆయన జోస్యం చెప్పారు. నైపుణ్యం, కొరత కారణంగా కార్మికులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని, ఇది హింస ద్వారా కాకుండా నైపుణ్యం ద్వారా వచ్చే విప్లవమని కార్ల్ మార్క్స్ కూడా ఊహించి ఉండరంటూ తన పోస్ట్‌ను ముగించారు.

## జర్మన్ కాస్మొటిక్ బ్రాండ్ ‘ఎసెన్స్’ను భారత్‌కు తీసుకొస్తున్న రిలయన్స్




రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిటైల్ విభాగం దేశంలో వేగంగా పెరుగుతున్న బ్యూటీ వ్యాపారంపై దృష్టి సారించింది. అందులో భాగంగా యూరప్‌లోని ప్రముఖ కాస్మొటిక్స్ బ్రాండ్ ‘ఎసెన్స్’ను భారత మార్కెట్‌కు తీసుకువస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఇది దేశంలో పెరుగుతున్న బ్యూటీ వ్యాపారంలో రాణించేందుకు సహాయపడుతుంది. ఈ మేరకు జర్మనీకి చెందిన గ్లోబల్ కాస్మొటిక్స్ కంపెనీ కాస్నోవా బ్యూటీతో ప్రత్యేక భాగస్వామ్యం కుదుర్చుకున్నామని రిలయన్స్ రిటైల్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సహకారం రిలయన్స్ రిటైల్ బ్యూటీ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తుంది. దేశవ్యాప్తంగా వినియోగదారులకు అధిక నాణ్యత, సరసమైన, హానికరంకాని ఎసెన్స్ బ్యూటీ ఉత్పత్తులను అందిస్తామని కంపెనీ వెల్లడించింది. ఎసెన్స్ ఉత్పత్తులు రిలయన్స్ రిటైల్ ఇంటిగ్రేటెడ్ ఓమ్నిఛానల్ ఎకోసిస్టమ్ ద్వారా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, బ్యూటీ స్టోర్‌లు, భాగస్వామ్య రిటైల్ ఫార్మాట్‌లలో లభిస్తాయి. అధికారిక పంపిణీదారుగా రిలయన్స్ రిటైల్ దేశవ్యాప్తంగా వీటిని అందుబాటులో ఉంచుతుందని పేర్కొంది.

# స్పోర్ట్స్


# కోల్‌కతాలోనే టీమిండియా.. గంభీర్ నేతృత్వంలో చెమటోడ్చిన ప్లేయర్లు!






దక్షిణాఫ్రికాతో జరిగిన తొలిటెస్టులో భారత జట్టు పరాజయం పాలైంది. ఈ నెల 22 నుంచి గౌహతిలో రెండోటెస్టు జరుగనున్నది. అయితే, ఈ పరాజయంతో రెండురోజులు విశ్రాంతి తీసుకోవడానికి బదులుగా జట్టు శిక్షణ తీసుకోవడంలో నిమగ్నమైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో భారత జట్టు సభ్యులు పలువురు మంగళవారం ప్రాక్టీస్ చేశారు. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారతదేశం 0–1తో వెనుకపడింది. రెండోటెస్టును ఎలాగైనా సమయం చేసి సిరీస్‌ను సమం చేయాలని భావిస్తున్నది. కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలో భారత ఆటగాళ్లు ఈడెన్ గార్డెన్స్‌లో శిక్షణ పొందారు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాత్రం ప్రాక్టీస్‌లో కనిపించలేదు. చాలామంది బ్యాట్స్‌మెన్ ప్రాక్టీస్‌లో చెమటో డ్చారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ధ్రువ్ జురెల్, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా నెట్స్‌లో బ్యాటింగ్ చేయగా.. ఆకాశ్‌దీప్, వాషింగ్టన్ సుందర్, కోల్‌కతాకు చెందిన పలువురు బౌలింగ్ చేశారు. కోల్‌కతా టెస్ట్‌లో భారత జట్టు ఓటమిని పాలైంది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. ఆ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా స్పిన్నర్లు సైమన్ హార్మర్, కేశవ్ మహారాజ్‌లపై భారత బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బందిపెట్టారు. టర్నర్ పిచ్‌లతోనే దక్షిణాఫ్రికాను ఇరుకున పెట్టాలని భావించిన టీమిండియా.. అదే వ్యూహంతో బోల్తాపడింది. నెట్ సెషన్‌లో సాయి సుదర్శన్, జురెల్ స్పిన్నర్లను ఎదుర్కొన్నారు. ఇద్దరూ ప్యాడ్‌లు ధరించి ముమ్మరంగా సాధన చేశారు. సాయి సుదర్శన్‌కు తొలి టెస్టు తుదిజట్టులో చోటు దక్కలేదు. అయితే, గౌహతి మ్యాచ్‌లో కూడా ఛాన్స్ లభించే అవకాశాలు తక్కువే. అలాగే, ధ్రువ్ జురెల్ కుడి కాలుకు ప్యాడ్‌లు లేకుండా సాధన చేయడం కనిపించింది. రివర్స్ స్వీప్‌పై ఎక్కువగా దృష్టి పెట్టాడు. ఈ ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌లో హెడ్‌కోచ్ గంభీర్ సాయి సుదర్శన్ ప్రాక్టీస్‌ను నిశితంగా పరిశీలించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్థానం కోసం సాయి సుదర్శన్ పోటీ పడుతున్నాడు. కోల్‌కతా టెస్టులో గిల్ గాయపడ్డ విషయం తెలిసిందే. రెండో టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశం లేదు. అయితే, సుదర్శన్ నెట్స్‌లో ఇబ్బంది పడుతున్నట్లు కనిపించాడు. నెట్ బౌలర్లు చాలా ఇబ్బంది పెట్టారు. గంభీర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ సైతం బ్రేక్ టైమ్‌లో సాయి సుదర్శన్‌తో సుదీర్ఘంగా చర్చించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. చాలా సేపు బ్యాటింగ్ చేసిన జడేజాతో సహా ఆరుగురు ప్లేయర్లు మాత్రమే ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు.

## సాయి, పడిక్కల్ కాదు!.. గిల్ స్థానంలో ఊహించని ఆటగాడు



సౌతాఫ్రికాతో రెండో టెస్టుకు టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ దూరం కానున్నట్లు తెలుస్తోంది. మెడ నొప్పి తీవ్రంగా ఉండటంతో అతడు ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదని సమాచారం. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినా ఇంకా కనీసం మూడు, నాలుగు రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు అతడికి సూచించినట్లు బీసీసీఐ వర్గాలు జాతీయ మీడియాకు వెల్లడించాయి. ప్రస్తుతం విమానంలో ప్రయాణించే పరిస్థితి లేదు కాబట్టి.. గువాహటి వేదికగా రెండో టెస్టుకు అతడు దూరమయ్యే పరిస్థితి ఉందని బీసీసీఐ అధికారి ఒకరు సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో తుదిజట్టులో గిల్ స్థానాన్ని మేనేజ్‌మెంట్ ఎవరితో భర్తీ చేస్తారనే చర్చ జరుగుతుండగా.. భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా ఊహించని ఆటగాడి పేరు తెరపైకి తెచ్చాడు.

ఈ మేరకు తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ.. “రుతురాజ్ గైక్వాడ్‌ను టెస్టు జట్టులోకి తీసుకోవాలా? ఈ మాట వింటే మీకు ఆశ్చర్యం కలుగవచ్చు. ఇప్పటికే సౌతాఫ్రికాతో టెస్టులకు జట్టును ఎంపిక చేసిన తర్వాత రుతు పేరెందుకు? అని మీరు అడుగవచ్చు. రెండో టెస్టులో గిల్ ఆడతాడా? లేదా? అన్న అంశంపై స్పష్టత లేదు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మెడ నొప్పి ఇంకా తగ్గలేదనే సమాచారం ఉంది. ఒకవేళ అతడు మ్యాచ్‌కు పూర్తిగా దూరమైతే.. సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్‌లో ఒకరిని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకుంటారా? ఇప్పటికే తుది జట్టులో ఆరుగురు లెఫ్టాండర్లు ఉన్నారు. మరి అలాంటప్పుడు మరో ఇద్దరు లెఫ్టాండర్ల (సాయి, పడిక్కల్)లలో ఒకరివైపు మొగ్గుచూపుతారా? అలాంటప్పుడు మొత్తంగా ఏడుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లను ఆడించాల్సి వస్తుంది.

## భారత్-బంగ్లాదేశ్ సిరీస్ రద్దు!




భారత్, బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్ల మధ్య వచ్చే నెలలో (డిసెంబర్) జరగాల్సిన పరిమిత ఓవర్ల సిరీస్ (మూడు వన్డేలు, మూడు టీ20లు) రద్దైనట్లు తెలుస్తుంది. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ సిరీస్‌కు అనుమతి లభించలేదని బీసీసీఐ వర్గాల సమాచారం. ఐసీసీ ఫ్యూచర్ టూర్ ప్రోగ్రామ్‌లో భాగమైన ఈ సిరీస్‌కు సంబంధించి ఖచ్చితమైన తేదీలు, వేదికలు ?ఖరారు కావాల్సి ఉండింది. ఈ లోపే రద్దు నిర్ణయం వెలువడిందంటూ ఓ ప్రముఖ వార్తా సంస్థ వెల్లడించింది. ఈ సిరీస్ జరగాల్సిన సమయంలో (డిసెంబర్ మూడో వారం) బీసీసీఐ ప్రత్యామ్నాయ హోమ్ సిరీస్‌కు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. జనవరి మొదటి వారంలో ప్రారంభమయ్యే మహిళల ప్రీమియర్ లీగ్ దృష్ట్యా ఈ సిరీస్ చిన్నదిగా ఉండే అవకాశం ఉందని సమాచారం?. డబ్ల్యూపీఎల్ తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల కిందట పురుషుల క్రికెట్‌లో భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగాల్సిన సిరీస్ వాయిదా పడింది. ఆగస్టులో భారత పురుషుల జట్టు పరిమిత ఓవర్ల సిరీస్ కోసం బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉండింది. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా ఆ సిరీస్‌ను వచ్చే ఏడాది సెప్టెంబర్‌కు మార్చారు. ఇదిలా ఉంటే, తాజాగా ముగిసిన మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఛాంపియన్‌గా అవతరించిన విషయం తెలిసిందే. ఆ టోర్నీలో చివరి జట్టుగా సెమీస్‌కు అర్హత సాధించిన టీమిండియా.. సెమీస్‌లో ఆసీస్‌ను, ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి విశ్వవిజేతగా అవతరించింది. భారత మహిళల జట్టుకు ఇదే తొలి ప్రపంచకప్.

## సరికొత్త స్క్రీన్ ప్లేతో రాజ్ తరుణ్ 'టార్టాయిస్'



రాజ్‌తరుణ్, అమృత చౌదరి జంటగా, అవసరాల శ్రీనివాస్, ధన్యా బాలకృష్ణ ప్రధాన పా?త్రల్లో 'టార్టాయిస్' అనే కొత్త సినిమా ఆరంభమైంది. రిత్విక్ కుమార్ దర్శకత్వంలో ప్రశ్విత ఎంటర్‌టైన్మెంట్, ఎస్‌కే గోల్డెన్ ఆర్ట్స్, చందమామ క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్‌పై శశిధర్ నల్ల, విజయ్ కుమార్, ఇమ్మడి సంతోష్, రామిశెట్టి రాంబాబు నిర్మిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా సినిమా మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. రాజ్ తరుణ్ మాట్లాడుతూ%-% "టార్టాయిస్' చిత్రం చాలా కొత్తగా, వైవిధ్యంగా ఉంటుంది. నా కెరీర్‌కు కిక్ ఇచ్చే చిత్రం ఇది" అని తెలిపారు. "సరికొత్త స్క్రీన్ ప్లేతో సాగే థ్రిల్లర్ చిత్రం ఇది" అన్నారు రిత్విక్ కుమార్. "త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ఆరంభిస్తాం" అని శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి, రామిశెట్టి రాంబాబు పేర్కొన్నారు. ఈ చిత్రానికి చంద్రబోస్ లిరిక్స్ అందిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.




## పవర్‌ఫుల్ క్వీన్‌గా నయనతార!

లేడీ సూపర్‌స్టార్ నయనతార టాలీవుడ్‌లో మళ్లీ బిజీ అయింది. కొన్నాళ్ల పాటు తెలుగు తెరపై అంతగా కనిపించని నయన్..ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకెళ్తుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి సరసన 'మన శంకర్ వరప్రసాద్ గారు' చిత్రంలో నటిస్తోంది. దీంతో పాటు సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ కొత్త సినిమాలోనూ నయన్ హీరోయిన్‌గా నటించబోతోంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలయ్యకు జోడీగా నయనతార నటించబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. నేడు(నవంబర్ 18) నయనతార బర్త్‌డే. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోని రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో నయనతార పవర్‌ఫుల్ మహారాణి పాత్రలో కనిపించబోతున్నట్లు నిర్మాణ సంస్థ వెల్లడించింది. 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియోతో ద్వారా చిత్ర యూనిట్ నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. కాగా, బాలయ్యతో నయనతార ఇప్పటికే మూడు సినిమాల్లో నటించింది. తొలుత సింహా చిత్రంలో వీరిద్దరు కలిసి నటించారు. ఆ తర్వాత 'జై సింహా', 'శ్రీరామరాజ్యం' చిత్రాల్లోనూ ఈ హిట్ జోడీ రిపీట్ అయింది. ఇప్పుడు నాలుగోసారి వెండితెరపై ఈ జంట అలరించబోతుంది. గతంలో మలినేని గోపిచంద్, బాలయ్య కాంబోలో వచ్చిన 'వీరసింహారెడ్డి' సూపర్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఈ కాంబో రిపీట్ కావడంతో ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది.

## ఫస్ట్ టైం రవితేజకు జోడీగా ఆ స్టార్ హీరోయిన్

### అమ్మడి లక్ మాస్ రాజాకు కలిసొస్తుందా..!!

మాస్ మహారాజా రవితేజకు బ్యాడ్ లక్ వెంటాడుతుంది. వరుస గా సినిమాలు చేస్తున్నప్పటికీ అవి ప్రేక్షకులను మెప్పించలేకపోతున్నాయి. కొత్త కొత్త దర్శకులతో పని చేస్తున్నా కూడా ఒక్కటీ వర్కౌట్ కావడం లేదు.. అలాగే స్టార్ దర్శకులు కూడా రవితేజకు హిట్ ఇవ్వలేకపోయారు. మొన్నామధ్య హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయ్యింది. నిన్నటికి నిన్న మాసుజాతర అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చినా అది కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దాంతో రవితేజ ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సినిమా ఒకే ఒక్క సినిమా పడితే రవితేజ తిరిగి ఫామ్ లోకి వస్తారని ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం రవితేజ మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.



భర్తమహాశయులకు విజ్ఞప్తి అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు మాస్ రాజా మరో సినిమాను లైనప్ చేశాడని తెలుస్తుంది. శివ నిర్వాణ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో ఓ స్టార్ హీరోయిన్‌ను సెలక్ట్ చేశారని తెలుస్తుంది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా..? ఆమె ఎవరో కాదు స్టార్ హీరోయిన్ సమంత. గతంలో శివ నిర్వాణ దర్శకత్వంలో సమంత రెండు సినిమాలు చేసింది. ఒకటి నాగచైతన్య హీరోగా నటించిన మజిలీ. అలాగే విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఖుషి సినిమా. ఇక ఇప్పుడు మరోసారి శివ నిర్వాణ దర్శకత్వంలో సమంత నటిస్తుందని అంటున్నారు. ఈసారి రవితేజకు జోడీగా సామ్ నటిస్తుంది. మొదటిసారి సమంత రవితేజ కలిసి నటిస్తున్నారు. మరి సమంత అయినా రవితేజకు హిట్ ఇస్తుందేమో చూడాలి.



## ఒకే ఫ్రేమ్‌లో రుద్ర, మందాకిని, కుంభ.. ట్రెండింగ్‌లో వారణాసి యాక్టర్ల సెల్ఫీ

తెలుగు ప్రేక్షకులతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ వారణాసి ఎస్‌ఎస్ రాజమౌళి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మహేశ్ బాబు లీడ్ రోల్‌లో, బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ ముగ్గురూ పలు అంతర్జాతీయ మీడియా సంస్థలతో చిట్‌చాట్ చేశారని తెలిసిందే. ఓ ఇంటర్వ్యూ పూర్తయిన తర్వాత ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, మహేశ్ బాబు సెల్ఫీ దిగారు. ఇందులో ప్రియాంకా చోప్రా మందాకిని పాత్రలో కనిపించనుంది. మహేశ్ బాబు రుద్రగా కనిపించనుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ రోల్‌లో నటిస్తున్నాడు. ప్రపంచమంతా చుట్టేయబోతున్న కథలోని ముఖాలు.. ముగ్గురి కలయికలో డిఫరెంట్ హీట్ ఉండబోతుందనే క్యాప్షన్‌తో మహేశ్ బాబు టీం పోస్ట్ చేసిన ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో లాంచ్ చేసిన టైటిల్ గ్లింప్స్‌లో మహేశ్ బాబు త్రిశూలాన్ని చేతపట్టుకుని ఎద్దు (నంది)పై స్వారీ చేస్తున్న విజువల్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## బ్లాక్ బస్టర్ సినిమాలన్నీ వదులుకుంది.. ఇప్పుడు హిట్స్ లేక సతమతం



సినిమా ఇండస్ట్రీలో హిట్స్, ఫ్లాప్స్ అనేవి చాలా కామన్. హీరోలు, హీరోయిన్స్ చాలా మంది హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. కొంతమంది మాత్రం ఫ్లాప్స్ వస్తే కనిపించకుండా పోతారు. ముఖ్యంగా హీరోయిన్స్.. సినిమాలు ఫ్లాప్ అయితే చాలు ఐరెన్ లెగ్ అని ట్యాగ్ వేసేస్తారు. సినిమా అవకాశాలు కూడా తగ్గిపోతాయి.. క్రమంగా ఇండస్ట్రీలో కనిపించకుండాపోతారు.. కానీ ఈ హీరోయిన్ రూటే సపరేట్.. 20ఏళ్లుగా ఒక్క హిట్ అందుకోలేకపోయింది.. ఇరవై ఏళ్లకు పైగా సినీ ఇండస్ట్రీలో ఉంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఇరవై ఏళ్లుగా హిట్స్ మాత్రం అందుకోలేకపోయింది. కానీ ఆమె క్రేజ్ మాత్రం ఎక్కడ తగ్గలేదు. అందంలో అప్సరస.. గ్లామర్ డోస్ కూడా ఎక్కువే.. కానీ అదృష్టం మాత్రం దక్కలేదు ఈ చిన్నదానికి.. ఇంతకూ ఆమె ఎవరంటే..! బాలీవుడ్ ముద్దుగుమ్మ చిత్రాంగదా సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిత్రాంగదా రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జన్మించి, అక్కడే పెరిగింది. బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యింది. 2005లో హజారోన్ ఖ్వైషీన్ ఐసీ అనే క్రైమ్ డ్రామాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ నుంచి హీరోయిన్ గా మారింది ఈ చిన్నది. హీరోయిన్ గానే కాదు నిర్మాతగానూ చేసింది. 2018లో సూర్మా అనే స్పోర్ట్స్ డ్రామాకు నిర్మాతగా వ్యవహరించింది. ఇటీవలే హౌస్‌ఫుల్ 5 సినిమాలోనూ కనిపించింది ఈ ముద్దుగుమ్మ. సినీ కెరీర్ లో చిత్రాంగదా సింగ్ తొమ్మిదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. ఆ సమయంలో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ మిస్ చేసుకుంది. అలాగే గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. కెరీర్ లో నేను ఎన్నో తప్పులు చేశాను. నేను ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకున్నా.. గ్యాంగ్‌స్టర్ సినిమా నేను రిజెక్ట్ చేశా.. అంతే కాదు తను వెడ్స్ మను సినిమాను కూడా నేను మిస్ చేసుకున్నా.. మంగల్ పాండే'లో అమీషా పటేల్ చేసిన పాత్రను కూడా నేను రిజెక్ట్ చేశా.. అని తెలిపింది. సినిమాలు నిరాశపరిచినప్పటికీ ఆమె నటనకు ఎప్పుడూ మంచి మార్కులే పడ్డాయి. కానీ కమర్షియల్‌గా పెద్ద హిట్స్ లేకపోవడం ఆమె కెరీర్‌కు మైనస్‌గా మారింది. ఇప్పటికి కూడా ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో అవకాశాలు అందుకుంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.